



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం 25 నవంబర్ 2025

## నవంబర్ 25న మహిళా సంఘాలకు
# వడ్డీ లేని రుణాలు పంపిణీ ...

### -డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
### -చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్ లు, పీఎంఏవై పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నవంబర్ 25న ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు, స్కాలర్షిప్ లు, పీఎంఏవై పై సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల నాణ్యత పట్ల మహిళల నుంచి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి చీరలు చేరే విధంగా సమన్వయంతో పని చేసిన కలెక్టర్లు, ఇతర సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు

2లో

## ప్రజా సంక్షేమానికి
# మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

### -CMRF చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో CMRF లబ్ధిదారులైన పద్మావత్ నిరంజన్ కు 60,000/- రుద్ర స్వరూప రాణి కి 32,500/- విలువ గల CMRF చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రితుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు

2లో

## మర్యాదపూర్వకంగా
# జిల్లా కలెక్టర్‌ని కలిసిన కల్లూరు ఏసిపి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కల్లూరు ఏసీపీ గా బాధ్యతలు స్వీకరించిన వసుంధర యాదవ్, సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు.

2లో

# ఏసీబీ వలలో అవినీతి చేప

### -15000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మధిర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె. చందర్



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఓ భవన కార్మికుడి డెత్ క్లెయిమ్ విషయములో అతని పేరు మీద వచ్చే 1లక్ష 30 వేల ఇన్సూరెన్స్ ఫైల్ ను జిల్లా ఆఫీస్ కి పంపడానికి మధిర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ రూ 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పి వై.రమేష్ రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు. 2024లో భవన కార్మికుడు మరణించగా మృతుడి భార్యను మధిర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చందర్ మృతుని భార్య నుండి 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా అంత డబ్బులు ఇచ్చుకోలేని ఆమె ఏసీబీ అధికారులను ఆశ్రయించగా అధికారుల సూచన ప్రకారం రూ.15 వేల మధిర అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కె చందర్ తీసుకుంటుండగా ఏసిబి అధికారులు హ్యాండెడ్ పట్టుకున్నారు.

## ప్రభుత్వ విధులను జవాబుదారీతనంతో
# పకడ్బందీగా నిర్వర్తించాలి...

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### -ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వ విధులను అధికారులు జవాబు దారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు .కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు సంబంధిత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజావాణికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి

2లో

# నవంబర్ 25 న మహిళా సంఘాలకు వడ్డి లేని రుణాలు పంపిణీ ...

## -డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రంగా మరో విడత వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నవంబర్ 25న చేపట్టాలని, శాసనసభ్యులకు కలెక్టర్లు వెంటనే సమాచారం అందించాలని అన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి మండల మహిళా సమాఖ్యలను, గ్రామ మహిళా సమాఖ్యలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. వడ్డీ లేని రుణాలకు సంబంధించిన నిధులు ఈరోజు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. వడ్డి లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలు స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించాలని అన్నారు. టిసిఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ 3వ విడత క్రింద మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ పంపిణీ చేయాలని అన్నారు. వడ్డీ లేని రుణాల కార్యక్రమం పకడ్బందీగా అమలు అవుతుందనే సందేశం మహిళలకు వెళ్ళేలా నవంబర్ 25న మంగళవారం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు ఒక్కోచోట వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ 9, 10వ తరగతి విద్యార్థులకు అందించడం జరుగుతుందని, దీనికి విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించి పంపిణీ చేయకుండా పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సంబంధించి పీఎంఏవై అర్బన్ నుంచి నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, కేంద్రం నుంచి నిధులు రావాలంటే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చేరుకున్న ఇందిరమ్మ చీరలు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలందరికీ పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ప్లానింగ్ తో వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, హౌసింగ్ పిడి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 చెక్కులకు కలిపి రూ.ఎ92,500/- మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. పేద ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర OBC అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు కాటం కొమురయ్య జెట్ల కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వర రావు, కాటం యాదయ్య శనిగరం ఉప్పలయ్య, ఎమ్మె రామకృష్ణ తుపాకుల నాగేశ్వరరావు , మరాఠీ బీరేష్, గోనెల రవిశంకర్, మంగ యాదయ్య, వట్టికూటి ఉమాదేవి , సుధగాని మల్లికార్జున్, సుధగాని నరేష్, రుద్ర సదానందం, పసుమర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విధులను జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మొదటిపేజీ తరువాయి

సందర్శించి అందించిన ఫీడ్ బ్యాక్ నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఓకు సూచించారు. ప్రతి జిల్లా అధికారి తనకు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేస్తూ ఆహార నాణ్యత, కిచెన్, పరిసరాలు ఇంప్రూవ్ చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, వి.ఐ.పి. కార్యక్రమాల సమయంలో ప్రోటోకాల్ తప్పిదాలు ఉండవద్దని, వి.వి.ఐ.పి. కార్యక్రమాల షెడ్యూలింగ్ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, జిల్లా అధికారులు తమ వద్ద ఈ సమాచారం ఎప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య స్కూల్, మామిళ్ళగూడెం బ్రాంచ్‌లో సోషల్ వీక్ సెలబ్రేషన్స్ ప్రారంభం











ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో సోషల్ వీక్ సెలబ్రేషన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు థీమ్‌గా "ట్రెడిషనల్ అటైర్ డే" నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భారతదేశంలోని 28 రాష్ట్రాల సంప్రదాయ దుస్తులను ధరించి, దేశ వైవిధ్యాన్ని, సంస్కృతిని అద్భుతంగా ప్రతిబింబించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక దుస్తులు, శైలులు, ఆభరణాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవభావం, ఐక్యత, జాతీయత మరియు దేశభక్తి భావాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యం.కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ,ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి , ప్రైమరీ ఇన్‌చార్జ్ రేణుక, సోషల్ టీచర్స్ ఉష , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్లో గంజాయి రవాణా

## -పట్టుకున్న వన్ టౌన్ పోలీసులు

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఖమ్మం వన్ టౌన్ ఎస్సై మౌలానా, సిబ్బంది వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా, సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ఆవరణలో ఆటో స్టాండ్ వెనకాల ఇద్దరు వ్యక్తులు రెండు సూపర్ బ్యాగులతో అనుమానాస్పదంగా కనబడుతూ పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నించగా, పోలీసులు వారిని పట్టుకుని విచారించగా వారు గంజాయి వ్యాపారం చేస్తున్నామని అంగీకరించినారు. వీరిద్దరూ గంజాయిని ఒరిస్సాలోని సందీప్ కుమార్ బుయ వద్ద తక్కువ ధరకు కొని ట్రైన్ మార్గం ద్వారా ప్రయాణించి పూణేలో నివాసముండే అతుల్ సదాశివ్ అవాడ్ కి ఎక్కువ ధరకు అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. వీరు నిన్న రెండు సూపర్ బ్యాగులలో 50 కేజీల గంజాయిని తీసుకొని పలాస వద్ద కోణార్క్ ట్రైన్ ఎక్కి పూణే వెళ్తుండగా, ఖమ్మం సమీపంలో రైల్వే పోలీస్ వారు అనుమానంతో వీరు ప్రయాణిస్తున్న ట్రైన్ భోగీలను తనిఖీ చేస్తుండగా పట్టుబడతామేమో అనే భయంతో వీరిద్దరూ ఖమ్మంలో రెండు సూపర్ బ్యాగులలో గల గంజాయిని తీసుకొని ట్రైన్ దిగినారు. వీరి వద్ద నుండి రెండు సూపర్ బ్యాగు లలో కలిపి మొత్తం 25 బ్రౌన్ కలర్ కలిగిన ప్యాకెట్లను పంచనామా నిర్వహించి స్వాధీన పరచుకోవడం జరిగింది. స్వాధీనపరచుకున్న 25 ప్యాకెట్ల లో గల గంజాయి బరువు 50.137 కేజీలు. స్వాధీనం పరుచుకున్న గంజాయి విలువ సుమారు 25,06,850/- ఉంటుంది. పుష్కర్ పరిచ్ఛ అనే ముద్దాయిపై 2023 వ సంవత్సరంలో నేలకొండపల్లి ఎక్సైజ్ పోలీస్ వారు ఇతని వద్ద గంజాయిని సీజ్ చేసి ఇతన్ని జైలుకు పంపినారు. అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచయడం జరుగుతుంది.




**ముద్దాయిల వివరములు:**

1. పుష్కర్ పరిచ్ఛఏ రాహుల్ S/o పొంచమోనా పరిచ్ఛ, 45సం.లు, క్రిస్టియన్, కూలి, తరంగడ గ్రామం, పరాలఖేముడి తహసీల్, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం.
2. సంతోష్ పైకా S/o గోఖుల్ పైకా, 28సం.లు,ST-ఆదివాసి, కూలి, R/o అఖిలి గ్రామం, యెహొన తహసీల్, గజపతి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం
3. సంజిత్ కుమార్ బుయ R/o బోరిపోదర్ గ్రామం, బెల్లంగుంత తహసీల్, గంజాం జిల్లా, ఒడిస్సా రాష్ట్రం
4. అతుల్ సదాశివ్ అవాడ్ R/o పూణే, మహారాష్ట్ర రాష్ట్రం.

సూర్య
www.suryaa.com
మంగళవారం 25 నవంబర్ 2025

# కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే హక్కులు

-వందేళ్ల చరిత్ర త్యాగమయం
-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ
-జిల్లా సరిహద్దుల వద్ద జాతాకు ఘన స్వాగతం
-సరిహద్దుల నుంచి ఖమ్మం ఇందిరా నగర్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే ప్రజల హక్కులు సాధించబడ్డాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కమ్యూనిస్టు జాతాకు నేతృత్వంవహిస్తున్న పశ్య పద్మ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర త్యాగాలమయమని అనేక మంది పేదల అభ్యున్నతి కోసం, కార్మిక హక్కుల కోసం భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో అశువులు బాశారని ఆమె తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా బాసరలో బయలు దేరిన సిపిఐ జాతా సోమవారం జిల్లా సరిహద్దు నాయకన్గూడెం వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దుల వద్ద సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, పుచ్చకాయల కమలాకర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. వందలాది మోటార్ సైకిళ్లతో ప్రారంభమైన ర్యాలీ కూసుమంచి, పొన్నేకల్, వరంగల్ క్రాస్ రోడ్డు, పెద్దతండా, నాయుడుపేట, బైపాస్ రోడ్డు మీదుగా ఖమ్మంకు చేరుకుంది. ఖమ్మంలో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో పశ్య పద్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని ఇప్పుడు దేశభక్తి గురించి నీతులు వల్లేవేస్తున్న ఏ ఒక్కరూ నాటి స్వాతంత్ర్య పోరాటంలో లేరని వారి పాత్ర శూన్యమన్నారు. స్వాతంత్ర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధాన్ని విధించారని నిర్బంధాలను సైతం లెక్కచేయక ప్రజల హక్కుల కోసం పోరాడిందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఈరోజు ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, సంక్షేమ పథకాల వెనక కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని కమ్యూనిస్టులతోనే హక్కులు సాధించబడ్డాయని ఆమె తెలిపారు. భారతదేశ నడిబొడ్డున స్వాతంత్ర్య రాజుగా ప్రకటించుకున్న నిజాం రాజు మీర్ ఉస్మాన్అలీఖాన్ పట్ల నాటి పాలకులు సానుకూలంగా ఉంటే నిజాం రాచరికానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిందన్నారు. నిర్బంధాలను సైతం లెక్కచేయక జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఆమె తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట రాజకీయ స్థితిని ఎదుర్కొంటుందని పాలక వర్గాలు సంపన్నులకు కొమ్ముకాస్తున్నాయని సంపన్న వర్గాల ప్రతినిధిగా మాత్రమే మోడీ పని చేస్తున్నారని పద్మ తెలిపారు. ఈ దేశానికి ప్రధానిగా కాకుండా కార్పొరేట్లకు ప్రతినిధిగా మోడీ పని చేస్తుండడంతో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు. మతం ఎజెండాగా సాగుతున్న ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్నామని లక్షలాది మందితో నిర్వహించే ఈ సభభవిష్యత్తు రాజకీయాలకు వేదిక కానుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జాతాకు నేతృత్వం వహిస్తున్న వలీఉల్లా ఖాద్రి,ఉప్పలయ్య, నరేంద్ర, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలి

-: జడ్పీ సీఈవో దీక్ష రైనా
-ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ప్రోగ్రాంలో భాగంగా తిరుమలయ పాలెం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల సందర్శన



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో ఈనెల 27నుంచి 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్' అనే కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భాగంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రాథమిక పాఠశాల మరియు తిరుమలయపాలెం ప్రాథమిక పాఠశాలలను జడ్పీ సీఈఓ దీక్ష రైనా. సీఎంఓ బాజోజు ప్రవీణ్ కుమార్. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు .ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమం పాఠశాల సమయాల్లో మాత్రమే అమలు చేసేలా డిజైన్ చేయాలని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు టీచర్లు పట్టుదలతో కృషి చేయాలన్నారు. ఇంగ్లీష్? భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేసినట్లు తెలిపారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని సూచించారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఇంగ్లీష్? చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేసినట్లు చెప్పారు. రోజూ టీచర్ యాక్టివిటీ, స్టూడెంట్ యాక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి విద్యార్థికీ చదివే సామర్థ్యం వస్తుందని చెప్పారు. ప్రతీ బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో వాస్త పరిస్థితులను యాప్ లో అప్ డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్. ఎంఈఓ శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం






**మధిర, సూర్య మేజర్ న్యూస్**

జగయ్యాపేట మండలం మల్కాపురం వాస్తవ్యులు లింగనబోయిన గౌతమీ, లింగన బోయిన అను ల పుట్టినరోజు సందర్భంగా మధిర ఆదరణ ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మంచి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి గౌతమి,అను లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ సదస్సుకు తరలి రావాలి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ రాష్ట్రంలో బిసి, ఎస్సి, ఎస్టి లకు సామాజిక న్యాయం రాజ్యాధికారం కావాలని ఖమ్మం లో జరిగే సదస్సు విజయవంతం చేయాలని కరపత్రాలను అందజేశారు. బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వ ర్యంలో ఖమ్మం నగరంలో ఈనెల 30వ తారీకు జరిగే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సదస్సుకు హాజరుకావాలని పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలో షాపు షాపుకు తిరిగి బీసీ సంఘం నాయకులు కరపత్రా లను పంపిణీ చేసి ఆహ్వానించారు. బీసీ ఎస్టీ ఎస్సీ సామాజిక న్యా యం కోసం రాజ్యాధికారం కోసం ఏకమయ్యేందుకు జరిగే ఈ సద స్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు మల్లెల శ్రీనివాసరావు, పంతంగి వెంకటేశ్వ రరావు, పెరుగు రవి, కొనకళ్ళ జగదీష్ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖ సహకార సంఘాలకు చేప పిల్లల పంపిణీ



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**


తిరుమలాయపాలెం మత్స్యశాఖ కార్మికుల బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమం సోమవారం తిరుమలాయపాలెం మండలంలో నిర్వహించబడింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల మత్స్యశాఖ సభ్యులు ఓరా వెంకటేశ్వర్లు, తురక వేణు, కృష్ణల ఆధ్వర్యంలో జల్లేపల్లి మత్స్యశాఖ సంఘానికి చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒరా వెంకటేశ్వర్లు తగడబోయిన కృష్ణ రామన బోయిన వెంకటేశ్వర్లు రామన బోయిన నరసయ్య జల్లేపల్లి మత్స్యశాఖ సభ్యులు చింతల వెంకన్న, దడిదల రమేష్, సంకరబోయిన యల్లయ్య, దడిదల అశోక్, పందిరి రమేష్, దువ్వ రాజబాబు, భద్రయ్య, మాల్సూర్ తదితరులు పాల్గొన్నారు. చేప పిల్లల పంపిణీతో జల్లేపల్లి గ్రామంలోని చెరువులలో చేపల ఉత్పత్తి మరింత పెరుగుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చేపల పెంపకాన్ని ఆధునిక విధానాలతో అభివృద్ధి చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామంలోని మత్స్యకార కుటుంబాల ఆర్థిక పురోగతి కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేయాలని సభ్యులు కోరారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహణ కోసం సిబ్బంది శ్రమించారు. అధికారులు చేపట్టిన పనితీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

# కాంగ్రెస్‌తోనే పంచాయతీల అభివృద్ధి

**-కోనాయిగూడెంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు**

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్**

**-తుంబూరు దయాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పంచాయతీలు కేవలం కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతాయని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. మండలం లోని కోనాయిగూడెంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు సోమవారం కాంగ్రెస్లో చేరారు.వీరికి దయాకర్ రెడ్డి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధి ని కోరుకునే వారు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. మునుపెన్నడూ లేని, విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు.స్థానిక అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. పార్టీలు చేరిన వారికి మంత్రి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ చైర్మన్ శాతమూరి రమేష్ నాయకులు కోడాలి గోవిందరావు, కొనాయిగూడెం మాజీ సర్పంచులు పెంటమళ్ళ పుల్లమ్మ,తురక పాపయ్య, ఉప సర్పంచ్ వడ్లమూడి నరసయ్య,నాయకులు నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు,పాకనాటి కన్నారెడ్డి,జంగం లక్ష్మీనారాయణ, మామిడి వెంకన్న,కడియాల నరేష్,పరిమళ,మాధవి, కొమ్మినేని విజయబాబు తిగుళ్ల భవాని,మేకల అర్జున్,పేరయ్య,తోట సురేష్, చలపతి,అడపాల రామారావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి ఒక్క స్వయం సహాయక సభ్యురాలు నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవాలి

**– ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కలకోట సంపత్ కుమార్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సూర్య వివో గులాబీ వివో ఆధ్వర్యంలో నిర్వహించిన నగదు రహిత లావాదేవీల సభ్యురాల సమావేశంలో ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కలకోట సంపత్ కుమార్ ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా క్రాంతి స్వయం సహాయక సభ్యురాళ్లకు ఎన్నో ఆర్థిక వెసులుబాటు కల్పిస్తుందని స్వయం సహాయక సభ్యురాలు అయున్నట్లయితే వారికి చిరు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి ఆర్థికపరమైన సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా బ్యాంకు లింకేజీల ద్వారా ప్రతి సభ్యురాలు కి రెండు లక్షల రూపాయలు అందే విధంగా చూస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా తిరుమలాయపాలెం ఇందిరా క్రాంతి మండల సమైక్య పనిచేస్తుందని అన్నారు.ప్రతి స్వయం సహాయక సభ్యురాలు నగదు రహిత లావాదేవీలు నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరూ ఆన్లైన్ చెల్లింపులు అలవాటు చేసుకోవాలని సభ్యురాలు సంఘం సమావేశంలోనే నేరుగా సభ్యురాలు బ్యాంకుకు వెళ్లే పని లేకుండా తమ ఆన్లైన్ పేమెంట్ ల ద్వారా నగదును చెల్లించే విధంగా అది ఒక సభ్యురాలు అలవాటు చేసుకోవాలని తెలిపారు.తమ వ్యక్తిగత సమయాన్ని వెచ్చించకుండా ఇంటినుండే నేరుగా పొదుపు అప్పు డబ్బులు చెల్లించ వచ్చని ఆయన వివరించారు. ప్రతి సభ్యురాలు గ్రూపులను మంచిగా నడిపినట్లైతే వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉన్నవారికి ఇన్సూరెన్సు లభిస్తాయని ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని ఆయన తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో సిసి వెంకన్న, సీఆర్పీలు సౌజన్య, మౌనిక, వసుమతి, ఎస్బిఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ పాలసీ అధికారి కిరణ్, వివోఏలు మేకల కృష్ణవేణి, గోపోజు ఉపేంద్ర ఓబి సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# మన దేశ హృదయ స్పందన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి

**-మధిర బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా మధిరలో తెలంగాణ తల్లి విగ్రహము వద్ద జాతీయ జెండాని చేత పట్టుకొని ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి నాయకులు గెల్లా సత్యనారాయణ మరియు మందడపు సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతర గీతం మన దేశ హృదయ స్పందనగా అభివర్ణించారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో వందేమాతరం గేయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. మన జాతి గౌరవానికి సంబంధించిన ఈ మహెూన్నత గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి సందర్భంగా దేశమంతట ఉత్సవాల జరుపుకుంటు ఆనాటి జ్ఞాపకాలను ఎంతోమంది గుర్తు చేసుకుంటున్నారన్నారు. 1875లో బంకించంద్ర ఛటోపాధ్యాయ ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల గుండెల్లో దేశభక్తి జ్వాలలను రగిలించిందన్నారు. 1947లో స్వాతంత్రం వచ్చాక వందేమాతరం జాతీయ గేయంగా గుర్తింపు పొందిందన్నా ఆయన జాతీయగీతం గా జనగణమనకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో వందేమాతరం గేయానికి కూడా అంతే సమాన గౌరవాన్ని ఇచ్చారని దేశ గౌరవానికి ప్రత్యేకగా నిలిచిన ఈ పాట... ఇప్పటికీ ప్రతి జాతీయ వేడుకలో వినిపిస్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా నాయకులు పెరుమాళ్ళపల్లి విజయ రాజు ఖమ్మం జిల్లా పదాధికారి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు రాష్ట్ర నాయకులు మేకల నాగేంద్ర రైతు నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు చింతకాని మండల అధ్యక్షులు కొండ గోపి ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు జిల్లా కౌన్సిల్ నెంబర్ గుండ శేఖర్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు మర్సకట్ల స్వర్ణాకర్ చిలువేరు సాంబశివరావు పాపట్ల రమేష్ కొప్పురావూరి రామ యోగేశ్వరరావు డివిఎం సోమేశ్వరావు మండల నాయకులు బర్రా శ్రీనివాసరావు కొండ వెంకటేశ్వరరావు దార్ల ప్రభు పెరుమళ్ళపల్లి మోహన్ రావు దోర్నాల దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కల్లూరు ఏసీపీగా నియమితులై చార్జ్ తీసుకున్నె ఐపీఎస్ అధికారి వసుంధర యాదవ్ దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో సోమవారం ఉదయం మంత్రి తుమ్మల ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు .మంత్రి తుమ్మల ని ఏసిపి వసుంధర యాదవ్ తో పాటు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కూడా కలిశారు.

# కాటేపల్లి కిరణ్ ని పరామర్శించిన టిజిఐడిసి చైర్మన్ మువ్వా



**కల్లూరు నవంబర్24(సూర్య న్యూస్)**

కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ ని పరామర్శించన టిజిఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు.అనారోగ్యంతో ఖమ్మం స్తంబాద్రి హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకుని సోమవారం కాటేపల్లి నివాసంలో పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఆడిగితెలుసుకున్నారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,రామిరెడ్డి, నాగిరెడ్డి,రాచమళ్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి ఇందిరమ్మ చీరలు పంపిణి కార్యక్రమం ప్రారంభించిన పెనుబల్లి మండల వ్యాప్తంగా సోమవారం ప్రారంభించారు. ఆయా గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు ఇందిరమ్మ పేరిట చీరలు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందుల ఆదేశాలతో రామచంద్రపురం గ్రామంలో షేక్ కరీముల్లా, తాళ్లపెంట గ్రామంలో బాపిరెడ్డి, నరవత్తమ రెడ్డి, తుమ్మలపల్లిలో ఈడ కమలాకర్, పాలగాని రాంబాబు, రామచంద్రరావు బంజర గ్రామంలో అలుగోజు చిన్నస్వామి, సూరయ్య బంజర తండా గ్రామంలో రాజపోయిన కోటేశ్వరావు, కేలోతు సురేష్ నాయక్, వాంకుడోత్ కమల, మండాలపాడు గ్రామంలో పోతురాజు కిషోర్, గాయం రమేష్, వియ్యం బంజర గ్రామంలో గోగినేని రమేష్, మేకతోటి కాంతయ్య, పాత కారాయి గూడెంలో వంకాయలపాటి వెంకటేశ్వరరావు, పవన్ కుమార్, దూదిపాళ్ల ప్రసాద్, మరల కుంట గ్రామంలో వేముల కృష్ణారావు, లంకపల్లి, ఇతర గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఆడపడుచులకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివిధ గ్రామాల్లో చీరల పంపిణీ పండుగ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని వివిధ గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం పండుగ జరిగింది.మండలం లోని కోరట్లగూడెం, కోనాయి గూడెం, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, అమ్మగూడెం తదితర గ్రామాలలో జరిగిన చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీనివారెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ,పాపయ్య, నాయకులు నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొందయ్య,బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల అంజిని,పాకనాటి కన్నారెడ్డి.నంబూరి రామారావు,కడియాల నరేష్,పరిమి మాధవి, కొమ్మినేని విజయ్బాబు,మార్తి కోటి, కొత్తపల్లి సుబ్బయ్య,తిగుళ్ల భవాని,మేకల అర్జున్. పేరయ్య,తోట సురేష్, చలపతి.అడపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్కా బాగున్నారా

**- మాజీ ఎంపీపీ వలసాల జయలక్ష్మిఇంటికి దెందులూరు ఎమ్మెల్యే**



కల్లూరు నవంబర్24(సూర్య న్యూస్)

మండల పరిధి దారుకా బంజార గ్రామం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్ర హ ఆవిష్కరణ లో పాల్గొనటానికి వచ్చిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కల్లూరు మాజీ ఎంపీపీ వలసాల జయలక్ష్మి గృహానికి వెళ్లి అక్కా బావున్నవా అని ఆత్మీయంగా పలకరించి, చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకొన్నారు.కుమారుడు మణి కిషన్ నాయుడు, కుమార్తె ను పలకరించి మీకు ఏ అవసరం ఉన్నా నన్ను సంప్రదించండి నేనెప్పుడూ అందుబాటులో ఉంటాను అని తెలిపారు.

## మండలంలో కోలాహలంగా చీరల పంపిణీ!

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచండి!**
**- కామేపల్లి మండలం మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణి**
**-చేసినా ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.

మీ అందరి దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడింది .రేవంత్ రెడ్డి గారు కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయా లనే సంకల్పంతో ప్రతి పనిలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఉచిత బస్సు,ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందిస్తున్నారు.పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు,500రూ"గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.మహిళలందరిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం మహిళ సోదరులకు చీరలు పంపిణి చేస్తున్నాం.మంచి చేస్తున్న రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆశీర్వదించండి. అని ఆయనఅన్నారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్ రావు . ఎంపీడీవో జీ రవీందర్. తాసిల్దార్ సిహెచ్ సుధాకర్. వ్యవసాయ శాఖ అధికారి బి తారా దేవి. మార్కెట్ కమిటీ చైర్మన్ జి రాంబాబు. పీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. పిఎసిఎస్ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం. ధనియాకుల హనుమంతరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు భావ్ సింగ్. గబురు నాయక్. మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి.మహిళా సంఘాల ప్రతినిధులు. ద్వాక్రా మహిళలు. తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దుకు పోరాటం

**- ఐఎన్టీయూసీ,- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

స్థానిక సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనలతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ సమావేశం నిర్వహించారు. సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని , కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల తో పాటు సింగరేణి ఐక్య కార్మిక సంఘాలు మన సింగరేణి సంస్థను , కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి చేసే పోరాటాలు , నిరసన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ఐఎన్టియుసి నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొని జాక్ కార్యాచరణను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడం వల్ల కార్మికులకు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఈ కోడ్ లు అమలులోకి వస్తే కార్మిక సంఘాల ఉనికి కోల్పోవడమే కాక కార్మికులు సమ్మె హక్కు కోల్పోవడం , పని గంటల పెంపు , ఉద్యోగ భద్రత కోల్పోవడం తో పాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని తెలియజేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రతి కార్మికుడు తన హక్కులను కాపాడుకోవడం కోసం తను పనిచేసే సంస్థను కాపాడుకోవడానికి ముందు వరుసలో ఉండి ఐక్య కార్మిక సంఘాల పిలుపుమేరకు ప్రతీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఆర్గనైజింగ్ సెక్రటరీలు , వివిధ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## చీరలతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేయండి

**- బస్సుల సంఖ్య పెంచి, మహిళల ఇబ్బందులు తొలగించండి**
**- ఐద్వా సత్తుపల్లి డివిజన కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి**



కల్లూరు నవంబర్24(సూర్య న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, చీరలతో పాటు మహాలక్ష్మి చేయూత పథకాన్ని కూడా వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉచిత బస్సు అమలు చేసి బస్సుల సంఖ్య పెంచకపోవడంతో మహిళలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టే ముందు ఆరు గారెంటీలను అమలు చేస్తానని క్షేత్రస్థాయిలో రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం తో పాటు ఆర్థిక సాధికారతను చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు వాగ్దానం చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా మహాలక్ష్మి పథకం కింద నగదు తో పాటు తులం బంగారం ఇస్తానన్న మాట నీటి మూట అయింది అన్నారు. అలాగే అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు రెండు సంవత్సరాలకు ప్రతి మహిళకు చూసుకున్నట్లయితే ఇప్పటికే 50 వేల రూపాయలు అందాల్సి ఉందని, కానీ ఈ పథకం అమలుకు నోచుకోలేదు అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అని బస్సుల సంఖ్యను ప్రభుత్వం తగ్గించిందని, గ్రామీణ ప్రాంతాలకు అసలు బస్సు సౌకర్యమే లేదు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలంటే మహాలక్ష్మి పథకం చేయూత పథకం వెంటనే అమలుపరచాలన్నారు .అలాగే గ్రామీణ ప్రాంత మహిళల సౌకర్యార్థం బస్సు సర్వీసును పెంచి ఏదైతే వాగ్దానం చేసిందో వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గత ఆరు నెలల నుండి మున్సిపాలిటీ కార్మికులకు వేతనాలు లేక కుటుంబాలు వెలవెల

**-ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**




కల్లూరు సూర్య టౌన్ న్యూస్ నవంబర్ 24 :

మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే ఎలా బతకాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను ఆయన నేరుగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల తరబడి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల ఇల్లు ఎలా గడవాలన్నారు . చిరు ఉద్యోగులైన వీరికి వచ్చేది చిన్న జీతాలని, ఆ చిన్న జీతాలను సైతం నెలలు తరబడి చెల్లించకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న, వీరి జీతాలు మాత్రం పెరగడం లేదన్నారు. ఆరు నెల కాలంలో వంటనూనె రేటు మూడుసార్లు పెరిగింది అన్నారు. ఇకపోతే ఆరు సంవత్సరాల కాలంలో రెట్టింపు రేటుతో ప్రస్తుతం 156 రూపాయలుగా ఉందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోతుంటే కార్మికుల జీతాలు మాత్రం రోజురోజుకి కోతల విధింపబడుతున్నాయన్నారు.. ఈ రకమైన పరిస్థితులు ఏర్పడితే రాబోయే రోజుల్లో దారిద్ర రేఖకు దిగువున ఉండే కార్మికుల సంఖ్య రెట్టింపు అవుతుందని ఆయన ఈ సందర్భంగా వాపోయారు. ఎంపీలు ఎమ్మెల్యేలు నెలలు తరబడి జీతాలు తీసుకోకపోవడం లేదా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)లి జిల్లా ఉపాధ్యక్షులు ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి ఎండి వజీర్ మియా జిల్లా సమితి సభ్యులు మోదుగు సీతమ్మ, గొల్లమందల యశోద, జీనుగు మణిరాజ్ , చిన్న , అంజలి , సుధాకర్, ప్రకాష్, కట్ట నరసింహారావులి, లక్కినేని ప్రవీణ్ పాల్గొన్నారు.

# 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నేడు (నవంబర్ 25న) ప్రతి నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు పంపిణీ**

**-వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జిల్లాలో ఉన్న 19 వేల 670 మహిళా స్వయం సహాయక సంఘాలకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు నేడు (నవంబర్ 25న) మంగళవారం నాడు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి వడ్డీ లేని రుణం పథకాన్ని పునః రుద్దరించిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 వరకు రెండు విడతల్లో ఇప్పటి వరకు 16 వేల 48 స్వయం సహాయక మహిళా సంఘాలకు 37 కోట్ల 87 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 2024 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు గాను మరో 19 కోట్ల 27 లక్షల రూపాయలు 19 వేల 670 స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రభుత్వం నేడు విడుదల చేసిందని, వీటిని నవంబర్ 25న




అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో రఘునాథపాలెం రైతు వేదికలో 996 స్వయం సహాయక సంఘాలకు 99 లక్షల 95 వేల రూపాయలు, మధిర నియోజక వర్గం పరిధిలో శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయలు, పాలేరు నియోజకవర్గం పరిధిలో కూసుమంచి ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో 4750 మహిళా సంఘాలకు 4 కోట్ల 75 లక్షల రూపాయలు, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఎంఆర్ గార్డెన్స్, సత్తుపల్లి నందు 5039 మహిళా సంఘాలకు 4 కోట్ల 67 లక్షల రూపాయలు, వైరా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో వైరా గిరిజన భవన్ లో 3323 మహిళా సంఘాలకు 3 కోట్ల 13 లక్షల రూపాయలు, ఇల్లెందు నియోజకవర్గం పరిధిలోని కామేపల్లి మండలంలో 780 మహిళా సంఘాలకు 71 లక్షల 41 వేల రూపాయల వడ్డీ లేని రుణాలు నవంబర్ 25న పంపిణీ చేస్తామని కలెక్టర్ అన్నారు.వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొంటారని, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

---

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ





పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులివ్వ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# కుల,మతరహితమే ఈ దేశానికి సౌభాగ్యం...

**-మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్**

**-అయ్యప్ప స్వాములకు ఇంట్లో అన్నదానం ఏర్పాటు...**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**

ఖమ్మం రూరల్కుల,మతరహితమే ఈ దేశానికి సౌభాగ్యమని మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్ అన్నారు.స్నేహానికి పేద,ధనిక,కులం,మతం అనేది అడ్డేకాదని మనుషలందరూ సమానమంటూ నిరూపించాడు. మండలంలోని కాచిరాజు గూడెం గ్రామానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ షేక్ మదార్ తన చిన్ననాటి స్నేహితుడు శ్రీనివాస్ అయ్యప్ప మాల ధరించడంతో,స్నేహితునితో పాటుగా అయ్యప్ప మాల ధరించిన



మరికొంతమంది స్వాములకు కుల,మతాలకు అతీతంగా తన ఇంట్లో అన్నదానం పెట్టించి స్నేహానికి కులం,మతం అడ్డురాదని తెలియజేశాడు. ఈ సందర్భంగా మదార్ ను గ్రామస్తులు,అయ్యప్ప మాల ధరించిన స్వాములు అభినందించారు.

# మా భూమి చూపించండి సారూ...!

**-పట్టా లో భూమి... క్షేత్ర స్థాయి లో మాయం**

**-తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు దంపతులు ఆందోళన**

**-కార్యాలయంలో ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని నిరసన**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టాదారు రికార్డులో ఉన్న తమ భూమి ఎక్కడుందో చూపించాలని రైతు దంపతులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారం కు అడ్డుగా పడుకుని విన్నూత నిరసన తెలిపారు .వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం జిల్లా నేలకొండ పల్లి మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన కొలిపాక రామదాసు.భారతమ్మ దంపతులకు సర్వే నెంబర్ 229 లో 2 ఎకరాల 36 కుంటల భూమి ఉంది. ఇందుకు సంబంధించిన రికార్డులు ఉన్నాయి.కానీ క్షేత్ర స్థాయిలో భూమి దాదాపు 36 కుంటల భూమి తక్కువగా ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు.తమ కు చెందిన 2.26 ఎకరాలకు హద్దులు నిర్వహించాలని బాధితులు మండల జిల్లా అధికారులను పలుమార్లు కలిసి గోడు వినిపించారు. అధికారులు స్పందించుకోవడంతో చివరకు హైకోర్టులు కూడా ఆశ్రయించారు. సర్వే చేసి క్షేత్రస్థాయిలో భూమిని చూపించాలని న్యాయస్థానం అధికారులను ఆదేశించింది.ఈ మేరకు గతంలో జిల్లా సర్వేలు, అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. బాధితులు తమకు వెంటనే న్యాయం చేయాలని సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ప్రధాన ద్వారంకు అడ్డుగా పడుకొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. తమకు మా భూమి ని అప్పగించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యాలయం అధికారులు వచ్చి తాసిల్దార్ రాగానే సమస్యను వివరించండి అని నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. తాసిల్దార్ వి వెంకటేశ్వర్లను వివరణ కోరగా భూమికి సంబంధించిన 30 కుంటల భూమి గువ్వల గూడెం - ముజ్జిగూడెం రహదారి నిర్మాణంలో కలిసిందని సర్వేర్లు నివేదికను అందించారని తెలిపారు.

# వజ్జా వెంకయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి...

**-సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని**



**ఖమ్మం రూరల్**

**సూర్య మెజర్ న్యూస్**

:ఖమ్మం రూరల తల్లంపాడు సీపీఎం సీనియర్ నాయకులు వజ్జా వెంకయ్య ఆశయ సాధనకు గ్రామ యువత కృషి చేయాలని సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు అన్నారు.మండలంలోని తల్లంపాడు గ్రామంలో వజ్జా వెంకయ్య ఐదవ వర్ధంతిని సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వజ్జా వెంకయ్య స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బత్తినేని మాట్లాడుతూ...వెంకయ్య తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని తెలిపారు.గ్రామంలో దొరల ఆగడాలను ఎదిరించి పేద ప్రజలకు అండగా నిలిచిన వ్యక్తి వెంకయ్య అన్నారు. తన దగ్గర పని చేసిన పాలేర్లకు ప్రతి సంవత్సరం బట్టలు పంపిణీ చేసిన మహోన్నత వ్యక్తి వెంకయ్య అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వెంకయ్య కుమారులు వజ్జా శ్రీనివాస్, మల్లికార్జున్,సీపీఎం నాయకులు డాక్టర్ బత్తినేని రంగారావు,పల్లె శ్రీనివాసరావు,యామిని ఉపేందర్,నువ్వుల నాగేశ్వరరావు,వట్టికోట నరేష్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 25 నవంబర్ 2025




ఇందిరమ్మ చీరల పంపిణీ

## పథకం ప్రసంశనీయం

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి
- అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పేద గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

12లో



పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ

## కండీషన్లో ఉంచుకోవాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- హెడ్ క్వార్టర్స్ లో పోలీసు వాహనాల తనిఖీ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)–పోలీస్ వాహనాల డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు, ఇతర అధికారుల వాహనాలను ఆయన తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు, డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు.ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ గారు ప్రత్యేకంగా పరిశీలించారు.

మిగతా 8లో



గో "దారి"..

# రహదారి..



ఏటా కోటి రూపాయలకు పైగా వ్యాపారం

- అర్ధరాత్రి దాటక అక్రమానికి శ్రీకారం
- పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

గోదావరి నది సాక్షిగా అక్రమార్కులు బరితెగిస్తున్నారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు అక్రమ వ్యాపారంపై దృష్టి సారిస్తున్నారు.ఆవలి ఒడ్డున ఉన్న సుబ్బంపేట, ఎదిర అటవీప్రాంతాల నుండి ఖరీదైన టేకు దిమ్మలను మణుగూరు మండలంలోని రవాణాకు అనుకూలంగా ఉన్న కొండాయిగూడెం పుష్కర ఘాట్ వద్దకు చేర్చి అక్కడనుండి గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత టాటా ట్రాలీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గోదావరి నదిని అడ్డాగా చేసుకుని గో"దారి"ని ..రహదారిగా మార్చుకుని... ముప్పై దిమ్మల అరవై చెక్కలుగా వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నారు.ఇక వర్షాకాలంలో అయితే వరదలకు కొట్టుకువచ్చిన పెద్ద పెద్ద టేకు దిమ్మలను ఒడ్డుకు చేర్చి వారికి కావలసిన సైజుల్లో మిషన్ల ద్వారా అక్కడే కటింగ్ చేసి రవాణా చేస్తు న్నారు.ఇదంతా ఒక్కరోజు రెండు రోజులు జరిగే అక్రమ తంతేమీ కాదు.పట్ట పగలు వచ్చి టేకు కలపను చూసుకుని రాత్రి వేళల్లో రవాణా జరుగుతున్నా సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఏటా కోటికి పైగా టేకు బిజినెస్**

గోదావరి నదిని అడ్డాగా చేసుకుని ప్రతీ ఏటా కోటి రూపాయలకు పైగా అక్రమ టేకు కలప వ్యాపారం సాగుతోంది. గోదావరికి కొట్టుకు వచ్చిన భారీ టేకు చెట్లను యంత్రాలతో కటింగ్ చేసిన ఆనవాళ్లు ఇంకా అక్కడే దర్శనమిస్తున్నాయి.వర్షాకాలంలో ఒక దందా అయితే ప్రస్తుతం మరో దందా సాగుతోందని సమాచారం. టేకు దిమ్మలను కొండాయిగూడెం లంకలో మధ్యలో దాచివుంచి ఎక్కువ మొత్తంలో పడవల ద్వారా చేరవేసి తరలిస్తున్నట్లు తెలుస్తోంది.సంబంధిత అటవీశాఖ అధికారులు ఏమి చర్యలు తీసు కుంటారో మరి.



మిగతా 8లో





## పచ్చటి పొలాల్లో కత్తుల సంస్కృతి

- భూతగాదాలలో కత్తులతో ఇరువర్గాల దాడి

**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వరావుపేట మండల పరిధిలో ని నారవారి గూడెం గ్రామంలో ఒక భూతగాదా విషయంలో ఇరువర్గాలు కర్రలు కత్తులతో దాడి చేసుకున్నారు.. వివరాల్లోకి వెళితే ఐదు ఎక రాల పొలాన్ని శ్రీహరి అనే వ్యక్తి వద్దనుండి నారావారి గూడెం గ్రామా నికి చెందిన మంగా వెంకటేశ్వర్లు మంగా గణేష్ లు కొనుగోలు చేశారని అట్టి భూమిలో అరటి తోట వేశారని ఇదే ఇది ఎకరాల భూమి తమ దంటూ నారావారి గూడెం గ్రామానికి చెందిన గేదెల విష్ణు కుటుంబం తమ వద్ద ఆధారాలు ఉన్నాయంటూ తమ వద్ద ఉన్న ఆధారాలు చూపించ సాగారు.



మిగతా 8లో

ప్రజారక్షణ దళంగా

## 'జనసేవాదళ్'

విపత్తులు, ఆపద సమయాల్లో ప్రజలకు అండగా 'జనసేవాదళ్'నిలుస్తుంది

- ఎల్డిఆర్ఎఫ్, ఆర్మీ తరహాలో యువతకు శిక్షణ
- ఖమ్మం సభకు జిల్లా నుంచి 3000మంది వాలంటీర్లు కవాతులో పాల్గొంటారు
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- రామవరం ఉత్సాహంగా జనసేవాదళ్ శిక్షణ ప్రారంభం



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజల రక్షణ దళంగా యువతను సిద్ధం చేసేందుకు జిల్లా వ్యాపితంగా పది కేంద్రాల్లో వాలంటీర్ శిక్షణాతరగతులు నిర్వహించి శిక్షణ ఇస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రామవరం సాధన క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల స్థాయి వాలంటీర్ జనసేవాదళ్ శిక్షణా తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు.

మిగతా 8లో

సూర్య
www.suryaa.com

## పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ కండీషన్లో ఉంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

.పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమన్నారు.ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు. విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పచ్చటి పొలాల్లో కత్తుల సంస్కృతి

(మొదటిపేజీ తరువాయి)

ఇరు వర్గాలు పొలం మాదంటే మాదంటూ వాగ్వాదానికి దిగారు. గతంలో మూడు నెలల క్రితం నుండి గొడవ సాగుతుండగా పోలీసులను ఆశ్రయించగా గొడవ సర్దుమనువు కాకపోవడంతో ఇదే క్రమంలో గేదెల విష్ణు అతని కుమారుడు గేదెల సురేష్ అరటి తోట నరికేసారని మంగ వెంకటేశ్వర్లు మంగ గణేష్ ఆరోపించారు. ఈ క్రమంలో వారు పొలం వద్దకు వెళ్లగా గేదెల కుటుంబ సభ్యులతో మాట్లాడే క్రమంలో ఇరువర్గాలు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలు ఘర్షణ చివరికి కర్రలు కత్తులతో గేదెల కుటుంబ సభ్యులు మంగా వెంకటేశ్వర్లు గణేష్ పై దాడి చేశారని వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆ పొలం వద్ద గాయాల పాలై స్పృహ కోల్పోయిన వారిని అశ్వరావుపేటప్రభుత్వాసుపత్రికి హుటాహుటిన తరలించారు పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.




## సుభాని కార్టూన్ కు కలెక్టర్ ప్రశంస

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
విజయవాడలో మల్లెతీగ మాసపత్రిక ఆధ్వర్యంలో ఈ నెల 22,23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లీక్ జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరిగాయి.ఈ ఉత్సవాల్లో కార్టూన్ల ప్రదర్శన చోటు చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 275 కార్టూన్లు ప్రదర్శనకు వచ్చాయి వీటిలో బహుమతి పొందిన కార్టూనిస్టులకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా బహుమతులు అందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పాల్వంచ సీనియర్ కార్టూనిస్ట్ షేక్ సుభాని కూడా పాల్గొన్నారు. సుభాని గీసిన కార్టూన్ ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ప్రశంసిస్తూ సుభాని ని శాలువతో సన్మానించి మెమోంటో సర్టిఫికెట్ అందించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్నం లకు చెందిన కార్టూనిస్ట్ లు పాల్గొన్నారు.

# ప్రజారక్షణ దళంగా 'జనసేవాదళ్'

(మొదటిపేజీ తరువాయి)

శిక్షణాతరగతుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ఆలోచన నుంచి పుట్టిందే 'జనసేవాదళ్'అని, విజయవాడ నగరంలో హెచ్చుమీరిన రౌడీ మూకలను అదుపు చేసి ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రక్షణ కల్పించేదుకు 'జనసేవాదళ్'కు అంకురార్పణ చేశారని, ఈ దళం రాష్ట్ర, జాతీయ స్థాయిలో విస్తరించి సేవాకార్యక్రమాల్లో పాల్గొంటోంది తెలిపారు. జనసేవాదళ్ను ప్రజల రక్షణకు అంకితం చేసే దళంగా మరింతగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలు ఆపదలో ఉన్న సందర్భాల్లో, విపత్తుల సమయంలో ముందుండి సహాయం చేసే విధంగా యువతకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో శిక్షణ పొందిన సభ్యులు ప్రజలకు అండగా నిలిచేలా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా భారీ బహిరంగ సభ, కవాతును విజయవంతం చేయడానికి భద్రాద్రి జిల్లాలో నుండి మూడు వేల మందిని జనసేవాదళ్ దళంగా తయారుచేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో క్రమశిక్షణ, సేవాభావం, విపత్తుల నిర్వహణ, ప్రజా భద్రత వంటి అంశాలను ముఖ్యంగా బోధిస్తున్నామని



చెప్పారు. ఎల్డిఆర్ఎఫ్, మిలిటరీ, ఆర్మీ దళాల శైలిలోనే కఠినమైన శిక్షణా విధానాన్ని అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. పార్టీ కార్యక్రమాలు, బహిరంగ సభలు, శాంతి భద్రతల నిర్వహణ కూడా జనసేవాదళ్ బాధ్యతలేనని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, యాండ్ర మహేష్, మునిగడప పద్మ, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి శిక్షకులు మురళి, జిల్లా శిక్షకులు భూక్యా శ్రీనివాస్ శిక్షణా తరగతులు నిర్వహించారు.





## మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మహిళ సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఎంపీడీవో ధీరావత్ శ్రీనివాస్, ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైనటువంటి ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ నిరుపేద మహిళలకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా పేరిట చీరల పంపిణీ కార్యక్రమం చేయడం అభినందనీయమని అన్నారు. అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తు చేస్తూ మహిళల ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే విధంగా అమలవుతున్నటువంటి పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల పేరుమీద ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. తదనంతరం సీఎంఆర్ఎఫ్ రూ 2 లక్షల 90 వేలు చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,పెండకట్ల పాపారావు, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు వాసం శ్రీనాథ్,భరత్, మండల నాయకులు సుతారి కృష్ణ, కాంతు, సీనియర్ నాయకులు అతహర్,ఎంపీఓ పనీంద్ర, ఎంఈఓ కొమరం శాంతారావు, తహసిల్దార్ రాఘవరెడ్డి,ఏవో అనిల్ కుమార్, డాక్టర్ రేవంత్, మిషన్ భగీరథ ఏఈ సతీష్, పంచాయతీరాజ్ ఏఈ వినీత్, హౌసింగ్ ఏఈ వహీద్, గ్రిడ్ ఏఈ సాయి కిరణ్, సిడిపిఓ తార, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పావని,ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ గలిగె సమ్మక్క, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కెక్కర్ల సునిత పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో పాల్వంచ విద్యార్థి విజయకేతనం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025 ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి నవభారత పబ్లిక్ స్కూల్, 8వ తరగతి విద్యార్థిని పెంబుల రోడా గ్రేస్ అండర్ -19 ఓపెన్ సైట్ కేటగిరీలో రజత పతకం సాధించారు.సెలెక్ట్ అయిన క్రీడాకారులు జనవరి 5, 2026 నుండి మధ్యప్రదేశ్లోని భోపాల్ లో నిర్వహించబడనున్న జాతీయ స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఇటీవల సికింద్రాబాద్ లో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రథమ స్థానం గెలుపొంది , జనవరి, ఢిల్లీ లో జరిగే సైన్స్ ఎక్సిబిషన్ లో పాల్గొననున్నారు. విజేతలను జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఎమ్మెల్యే లు కూనంనేని సాంబ శివరావు, జారే ఆదినారాయణ, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి పరందామ




రెడ్డి, డిస్ట్రిక్ట్ ఎస్ జి ఎఫ్ సెక్రటరీ నరేష్, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.వి కె ప్రసాద్,రైఫిల్ షూటింగ్ కోచ్ నబి అభినందించారు.

## డిసిసి అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న నియామకం పట్ల నాగేందర్ హర్షం

ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న నియామకం పట్ల ఇల్లందు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గిన్నారపు నాగేందర్ హర్షం వ్యక్తం చేశారు. దేవి ప్రసన్న నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవు తుందని నాగేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల్లో పార్టీ విజయ దంక మ్రోగిస్తుందని



ఆయన అభిప్రాయపడ్డారు. పార్టీ అభివృద్ధి నే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్న ప్రసన్న ను అధిష్ఠానం వర్గం నియమించడం సంతోషంగా ఉందని నాగేందర్ అన్నారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కల్లూరు ఏసీపి సబ్ కలెక్టర్

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)

ఖమ్మం జిల్లాలోని కల్లూరులో నూతనంగా ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన ఐపీఎస్ అధికారిణి వసుంధర యాదవ్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలంలో గండుగులపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరు ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరిం చిన వసుంధర యాదవ్ కు శుభా కాంక్షలు తెలుపుతూ లా అండ్ ఆర్డర్ సమస్యల గురించి మంత్రి తుమ్మల ప్రస్తావించారు. ఈ క్రమంలోనే సబ్ కలెక్టర్ విజయ్ యాదవ్ కు ప్రజల సమస్యల పరి ష్కారానికి ముందుండాలని ఆయన తెలిపారు.

## అక్రమంగా గ్రావెల్ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

- అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు
- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)

అక్రమంగా గ్రావెల్ మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలి



స్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు బీసీ గురుకుల విద్యార్థులు ఎంపిక

- 6 గురు విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మండల కేంద్రంలోని బీసీ గురుకుల విద్యార్థులు 6గురు ఎంపికయ్యారని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబ డిన తరగతుల డిగ్రీ, జూనియర్ గురుకుల కళాశాల ప్రత్యేక అధికారి షేక్ బురాన్ తెలియజేశారు. ఆరుగురు విద్యార్థులను సోమవారం అధ్యాపక బృందం గురుకులంలో అభినందించారు.ఈ సందర్భంగా గురుకులం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గురుకులంలో జూనియర్ సీనియర్ ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఆరుగురు జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమంగా రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో ఎం యశ్వంత్ ఎంపీసీ సెకండియర్ హ్యాండ్ బాల్ లో, టి సాయిరాం బైపీసీ సెకండియర్, వాలీబాల్ లో, ఎస్జీఎఫ్ అండర్ 17టీ విభాగంలో జె ప్రజ్వన్– బి హరీష్ ఎంపీసీ ఫస్టియర్ సాఫ్ట్ బాల్ లో, ఏ వీరభద్రం ఎంపీసీ ఫస్టియర్ కోకోలో , టి విష్ణు ఎంపీసీ ఫస్ట్ ఇయర్ హ్యాండ్ బాల్ లో ఉత్తమ ప్రదర్శనతో రాణిం



చాలన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా రాణించి గురుకులం, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ఎంపికయ్యే విధంగా ప్రోత్సహించిన పిడి డాక్టర్ రఘువ రన్ ను కళాశాల ప్రత్యేక అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటిపి శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను టేట్ పరీక్షకు మినహాయించాలి..

- తెలంగాణ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)

ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టేట్) నుండి మినహా యింపు ఇవ్వాలని తెలంగాణ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఆయన మండలంలోని అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ గురుకులం, రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో చర్చించి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల చేరిక శాతం పడిపోయి, పాఠశాలలో విద్యార్థులు లేక మోతబడి పరిస్థితికి రావడం తో, బడుగు బలహీన వర్గాలు పిల్లలు విద్య కు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వందే అన్నారు. ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టడంతో ప్రభుత్వ పాఠశా లలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు మాత్రమే చదువుతు న్నారని, వారి జీవితం ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలలు అందుతుందని పాఠశా లలో చేర్పిస్తే ఫీజుల భారం మోయలేక తల్లిదండ్రులు అప్పుల పాలవుతు న్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ప్పటికీ ప్రభుత్వ జారీ చేసి ఉపాధ్యాయులను రిపోర్టులకే పరిమితం



చేయడంతో విద్యాబోధన కుంటుపడుతుందన్నారు. ఉపాధ్యాయులు విద్యాబోధనపై దృష్టి పెట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పర్యవే క్షణ పెంచితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం కొన్ని సంవత్సరాల క్రితం పదవి ఇరవై పొందిన ఉపాధ్యాయులకు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వకపోవడం వల్ల రిటైర్డ్ ఉపా ధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతూ మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని, వెంటనే రావాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లిం చాలని, నూతన పి ఆర్ సి అమలు చేయాలని పెండింగ్ డివిల్ ని వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని 317 జీవో వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం చేయుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి బి వీరు, మండల ఉపాధ్యక్షులు రమాదేవి, సభ్యులు ఎం విజయకుమారి, బి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలతో కలిగే అనార్ధలపై విద్యార్థులకు అవగాహన

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)

టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన" మిషన్ పరివర్తన" తెలంగాణ రాష్ట్రాన్ని, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని, దృక్పథంతో తీసుకున్న కార్యక్రమంలో భాగంగా విద్యార్థు లకు గంజాయి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ అవగాహన కల్పించారు. మిషన్ పరి వర్తనజిల్లా బాధ్యులు. వి .రవికుమార్ మాట్లాడారు. దేశ భవిష్యత్తు దిశా నిర్దేశం చేసే శక్తి ,నేడు యువతకు ఉందని, అటువంటి ఎంతోమంది యువకులు, నేడు సమాజంలో గంజాయి మత్తు పదార్థాలకు, బానిసవు తున్నారని, దీనివల్ల రాబోయే భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు. అందుకొరకు నేడు ప్రతి ఒక్కరు ,కూడా డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో, భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత ఉంచి, శ్రద్ధగా చదు వుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజంలోని చెడు రుగ్మతలకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు ,అధ్యాపకులు డ్రగ్స్ రహిత సమాజం నెలకొల్పుతామని ప్రతిజ్ఞ చేశారు. నషాముక్తభారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులకు, రంగోలి పోస్టర్ డిజైనింగ్ పోటీలను




నిర్వహించి, గెలుపొందిన విద్యార్థినీ,, విద్యార్థులకు బహుమతి ప్రధానము ప్రశంసా పత్రము అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి .సులోచన రాణి, స్టూడెంట్ కౌన్సిలర్ ఎండి. ముంతాజ్ అలీ, అధ్యాపకులు. బాబురావు ,బసవమ్మ, శంకర్ రావు, శ్రీనివాసరావు, వేణుగోపాల్, యాకూబ్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి ,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

## పిఆర్ టియు స్టేట్ సెక్రటరీలుగా బండి శ్రీనివాసరెడ్డి, అమృత కుమారి ఎన్నిక..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**
మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు పిఆర్టియు స్టేట్ సెక్రటరీలుగా ఎన్నికయ్యారు.సోమవారం జరిగిన రాష్ట్ర పిఆర్టియు కౌన్సిల్ సమావేశంలో మండల పరిధిలోని ముద్దులగూడెం గ్రామ యుపిఎస్ లో పనిచేస్తున్న బండి శ్రీనివాసరెడ్డి, దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న అమృత కుమారి లు పి ఆర్ టి యు రాష్ట్ర సెక్రటరీలుగా ఎన్నికవ్వటం పట్ల మండల శాఖ అధ్యక్షులు పి ప్రసాద్, పిఆర్టి యు మండల సభ్యులు ఎన్నికైన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేయడానికి పని చేస్తూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని నూతనంగా రాష్ట్ర సెక్రటరీలుగా ఎన్నికైన బండి శ్రీనివాసరెడ్డి, అమృత కుమారి లు తెలిపారు.



## సిఎస్పీ వద్ద బిఆర్ఎస్ ధర్నా

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు మణుగూరు సిఎస్పి కాటా ప్రాంతంలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలని, సిఎస్ ఆర్, డి ఎం ఎఫ్ టి నిధులను విడుదల చేయాలని పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహి ళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో నిరసన తెలిపారు.ప్రజల కష్టాలు దృష్టిలో ఉంచుకుని గుంతల రోడ్డును తక్షణమే సరిచేయాలని డిమాండ్ చేశారు.



## ఏకగ్రీవంగా సిఐటియు జిల్లా కమిటీ ఎన్నిక


**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మణుగూరులో రెండు రోజులుగా స్థానిక కిన్నెర కళ్యాణ మండపంలో జరుగుతున్న 4వ జిల్లా మహాసభలు ముగి శాయి. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా జీల కర్ర పద్మ, పిట్టల అర్జున్, గద్దల శ్రీని వాస్ రావు, ఎస్ ఏ నబి,దొడ్డ రవికుమార్, బి వెంకట రాజు, ఈసా వెంకటమ్మ, సహాయ కార్యదర్శిగా కే సత్య, జి ధనలక్ష్మి , భూక్య రమేష్, విజయగిరి శ్రీని వాస్, వజ్జా సుశీల, బండారు శరత్ రాజేష్ లు ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ 45 మందితో మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూత నంగా ఎన్నికైన అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగో కోడ్ లను ప్రవేశపెట్టిందన్నారు. వెనక్కి తగ్గేవరకు అలుపెరుగని పోరాటం నిర్వహిస్తామన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ వెనకడుగు వేయలేదని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చారని దానిలో భాగంగానే మహిళ సాధికారత కోసం పనిచేస్తున్న ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు విద్యుత్తు బిల్లు, అనేక కార్యక్రమాలను నిర్విర్యంగా పూర్తి చేశారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని తెలియజేశారు.ఇంది రమ్మ చీరల పంపిణీ విషయాల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికా కావద్దని 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళ ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు అందుతాయన్నారు. మైదాన ప్రాంతాలకు దీటుగా గుండాల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఖాసీం, ఎంపీడీవో బాలరాజు, ఏవో వెంకటరమణ, వెలుగు ఏపిఎం కమలాకర్, ఎంపీ ఓ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంఈఓ పార్వతమ్మ, సీఐ రవీందర్, మహిళా సమాఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్యమాచారి, ఎస్ కె ఖదీర్, ముత్తయ్య, బుచ్చయ్య, ధార అశోక్, అబ్దుల్ నబీ, చాట్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)**
ఆంధ్ర రాష్ట్రంలోని పెదవేగి మండలం బాపిరాజు గూడెం గ్రామంలో జరిగిన మండల రైతు జగన్ మనవడు వివాహ వేడుకలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులు సాయి మహేష్ చందనలను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొత్త దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు పర్వతనేని బాబ్జి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు, మండల లయన్స్ క్లబ్ బాధ్యులు రాచూరి వేణుగోపాలరావు, మాల మహానాడు నియోజకవర్గ నాయకులు బొజ్జా రమేష్, మండల యువజన నాయకుడు బొల్లికొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్నకు అభినందనల వెల్లువ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్న కు అభినందనలు వెల్లువెత్తాయి. జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవి ప్రసన్నను సోమవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిత్యం పని చేస్తూ ప్రజలతో మమేకమై ఉండే పార్టీ కార్యకర్త దేవి ప్రసన్న ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం సంతోషకరమని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తల ఎంపిక చేయడంతో పార్టీ ఎప్పటికైనా గుర్తిస్తుందనే నమ్మకం కార్యకర్తల్లో కలుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ భద్రాద్రి జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, జులూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మాలోత్ మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షులు లకావత్ లచ్చు నాయక్, ఓబిసి మండల అధ్యక్షులుగోపు రామకృష్ణ ( ఆర్కే) నాయుడు, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అనిల్ నాయక్, మండల సీనియర్ నాయకులు ఉసికల వెంకటేశ్వరరావు,మెంతుల కృష్ణ, కోర్సా రమేష్, తాటి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక కార్యక్రమంలో పార్టీ నాయకులు

- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం టిఆర్ఎస్ మండల నాయకత్వం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమంలో అధికారులు వారి విధులను మరిచి ప్రభుత్వ కార్యక్రమాలకు వేదిక మీద అధికారులు, ప్రజా ప్రతినిధులు,కాకుండా సంబంధించిన నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులను వేదిక మీదకు ఆహ్వానించడం అధికారులకు సరైన పద్ధతి కాదని టిఆర్ఎస్ మండల నాయకత్వం డిమాండ్ చేసారు .గతంలో కూడా పలు అధికారిక కార్యక్రమలల్లో నాయకులని వేదిక మీదకు ఆహ్వానించినటువంటి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు మండల అధికారులపై ఫిర్యాదు చేస్తామని ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమం లో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,చుంచు రామ్మూర్తి, గుంపెన శ్రీను,మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, లకావత్ రామారావు, కాట్రాజ్ కొండలు,శివారపు డాక్టర్ బాబు, తాటి వెంకటేశ్వర్లు, మేకల భాస్కర్,కాల్వ శాంసన్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన చంద్రబాబు

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని గుళ్లరేవు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు భూక్యా చంద్రబాబు ఆ పార్టీని వీడి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాసు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సోమవారం కొత్తగూడెం బూడిదగడ్డ లోని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నివాసంలో ఎమ్మెల్యే ని కలసిన చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.చంద్రబాబు తో పాటు గుళ్లరేవు నాయకులు భూక్యా కృష్ణ, నవీన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పార్టీ లో చేరుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, మాజీ ఎంపీపీ బానోత్ లాలు నాయక్,మండల నాయకులు పాపిన్ని జనార్దన్,రామిశెట్టి రాంబాబు, చౌడం నరసింహారావు, నున్నా కృష్ణయ్య, కిషన్,శాంతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి శిశు మందిర్ స్కూల్లో మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునే అలవాటు పెంపొందించేందుకు, పాల్వంచ లోని శ్రీ సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో సోమవారం మిల్లెట్స్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఆనంద్, వైస్ ప్రెసిడెంట్ దుర్గ మహేష్, ప్రవీణ్ , పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత,తల్లిదండ్రు లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇల్లందులో రాజు వెడ్స్ రాంబాయి హీరో హీరోయిన్ డైరెక్టర్, ప్రొడ్యూసర్ ల సందడి

**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**
ఇటీవల రిలీజ్ అయిన రాజు వెడ్స్ రాంబాయి సినిమా లో హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ లు స్థానిక సీతారామ థియేటర్ ను సందర్శించడంతో అభిమానులు పెద్ద ఎత్తున కేరింతల కొడుతూ వారికి స్వాగతం పలికారు. సినిమా హీరో అఖిల్ రాజ్, హీరోయిన్ తేజస్విని, సినిమా డైరెక్టర్ సాయిలు కాంపాటి, ప్రొడ్యూసర్ వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి తోపాటు ఇతర పిక్చర్ యూనిట్ అభిమానుల అభినందన మాలలను స్వీకరించారు. ఈ సందర్భంగా తేజస్విని, అఖిల్ రాజ్, డైరెక్టర్ కాంపాటి సాయిలు, ప్రొడ్యూసర్ వేణు ఉడుగుల, రాహుల్ మోపిదేవి లు మాట్లాడుతూ ఈ సినిమా పూర్తిగా గ్రామీణ ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, ఇల్లందు సమీపంలోని కోమరారం గ్రామంలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించామని తెలిపారు. ఇల్లందు మండలంలోని గ్రామాల్లో తమకు ఉన్న సంబంధాలను బట్టి సినిమా చూడడానికి పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరవుతున్నందుకు సాయిలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో సినిమా వంద రోజులు ఆడడం ఖాయమని మరో నటుడు చైతన్య జొన్నలగడ్డ




అన్నారు. చిత్ర బృందం సినిమా థియేటర్ కు చేరుకోగానే అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు చేస్తూ అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. మ్యాట్నీ షో విడిచిపెట్టగానే సినిమా యూనిట్ సభ్యులందరూ ప్రేక్షకులను కలిసి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం సినిమా థియేటర్ యాజమాన్యం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిస్ట్రిబ్యూటర్ వై. యశోధర్, అల్లం దుర్గం శ్రీనివాసులు హీరో హీరోయిన్, ప్రొడ్యూసర్ దర్శకునికి శాలువాతో సన్మానం చేశారు.

# హెవీ వాటర్ ప్లాంట్ అఫ్ సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ అవగాహన

- **హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జనరల్ మేనేజర్ శ్రీనివాస్**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)**
మండల కేంద్రం సమీపంలో ఉన్నటువంటి బారాజల కర్మాగారం యాజమాన్యం ప్రతి సంవత్సరం నిర్వహించే ఆప్ సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్. జనరల్ మేనేజర్ ఘంటసాల శ్రీనివాస్ పాల్గొని పరిశీలించారు. దీనిలో భాగంగా సేఫ్టీ అధికారులు మిట్టగూడెం జగ్గారం పాఠశాలలో విషవాయువు లీకేజీని వల్ల కలిగే పరిణామాలను ఎలా గుర్తించాలని విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గౌతమ్ నగర్ కాలనీలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ ప్రాంతంలో హెవీ ప్లాంట్ నిర్మాణం ముందస్తుగానే దేశ ప్రయోజనాల కోసం శాస్త్రవేత్తలు ఈ ప్రాంతాన్ని గుర్తించి ఇక్కడ ఉన్నటువంటి మౌలిక సదుపాయాలతో నిర్మాణం చేపట్టడం ఎంతో శుభదాయకమన్నారు.ప్రజలు అపోహలకు గురి కావద్దని హెచ్ టు ఎస్ గ్యాస్ విడుదల విషయంలో యాజమాన్యం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటుందని, దానిని నిర్వీర్యం చేయడానికి సుమారు 200 డిటెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫ్సెట్ ఎమర్జెన్సీ పరిస్థితులు ఎదుర్కోవటానికి వైద్య శాఖ సిబ్బంది చక్కటి సూచనలు అందజేశారని ఆయన అన్నారు. వైద్య అధికారులు విషవాయువు విడుదల అయినప్పుడు చికిత్సకు కావలసిన మెడిసిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. న్యూక్లియర్ తయారీ కోసం హెవీ వాటర్ ని తయారు చేయడం కోసం శాస్త్రవేత్తలు కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. కేవలం దేశ ప్రయోజనం కోసం శాంతి భద్రతల కోసం అనేక పరిశోధనలు చేసి కర్మాగారం నిర్మాణం ద్వారా దేశానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కర్మాగారం సమీప ప్రాంతాలలో మౌలిక సదుపాయలకు ఎటువంటి ఇబ్బందులు ఉంటే తక్షణమే ఏర్పాటు



చేయాలని ఆయన యాజమాన్యానికి దానితోపాటు ప్రతి గ్రామంలో విద్యుత్తు లైట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని శాఖ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా హెవీ వాటర్ ప్లాంట్ యాజమాన్యం ఉద్యోగస్తుల పిల్లలకు మంచి విద్యా విధానాన్ని అవలంబిస్తుందని భవిష్యత్తులో ఈ పాఠశాలలో చదువుకున్న ప్రతి ఒక్కరూ దేశంలో మంచి శాస్త్రవేత్తగా ఎదగాలని ఆయన అన్నారు.తాసిల్దార్ ఎంపీడీవో అధికారులు ప్లాంట్ బౌండరీస్ నిర్మాణం సమీపంలో అక్రమ కట్టడాలను తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.భారతర కర్మాగారం ప్రహరీ గోడలను చర్చుకొని సమీప ప్రాంతాలలో ఇంటి నిర్మాణాలు షెడ్లలో నిర్మిస్తున్నారని. దానివల్ల అత్యవసర సమావేశంలో అనేక ఇబ్బందులు వస్తాయని సమీప ప్రజలకు నిర్మాణం చేపట్టవద్దని, నిర్మించినటువంటి వాటిని తొలగించాలని సంబంధిత వారికి ముందస్తుగా తెలియచేయాలని ఆయన ఆదేశించారు. దేశ సురక్షణ కోసం నిర్మాణం చేసే హెవీ వాటర్ ప్లాంట్ ప్రహరీ ఆనుకొని నిర్మించిన కట్టడాలను తొలగించకపోతే, పోలీస్ కేసులు పెట్టి తొలగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మనిధర్, డీజిఎం లు జగన్నాధ శర్మ, తిరుమల్ రావు, యు రషీద్ హమీద్, సీఎ వో వేణు, సీఐ అశోక్ రెడ్డి, ఎంపీ ఓ ముత్యాలరావు, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన, ఎంపీ ఓ ముత్యాలరావు, వైద్య సిబ్బంది ముత్తాత పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపుతో మాలలకు తీవ్ర అన్యాయం

- **ఎస్సీలను రాజ్యాధికారానికి దూరం చేసేందుకు కుట్ర జరుగుతోంది**
- **వర్గీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి**
- **మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
ఎస్సీ వర్గీకరణతో విభజన వాదాన్ని తెరపైకి తీసుకువచ్చి దళితులకు రాజ్యాధికారాన్ని దూరం చేసేందుకే కుట్ర జరుగుతోందని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్ అన్నారు.హైదరాబాద్ పట్టణంలో నిర్వహించిన మాలల రణభేరి మహాసభలో డాక్టర్ రంజిత్ కుమార్ ప్రసంగించారు. రణభేరి మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల కేటాయింపులు మాలలకు,మరో 25 కులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.రాజకీయంగా మాల కులాలను దెబ్బతీసేందుకే వర్గీకరణ అంశాన్ని రాజకీయ పార్టీలు తెరపైకి తీసుకువచ్చాయని, ఎస్సీ వర్గీకరణ చట్టంలోని రోస్టర్ పాయింట్ల కేటాయింపు పునఃసమీక్షించి జీవో 99లో సవరణలు చేయాలని డిమాండ్ చేసారు.ఎస్సీల్లో విభజన వాదాన్ని తెరపైకి తీసుకువచ్చి మనువాద రాజకీయ పార్టీలు ఎస్సీలను రాజ్యాధికారానికి దూరం చేసేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీని నెరవేర్చడంలో విఫలమైందని రంజిత్ కుమార్ అన్నారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మాలల సమస్యల పరిష్కారానికి పోరాటాన్ని ఉదృతం చేస్తామని రంజిత్ కుమార్ పేర్కొన్నారు.ఎస్సీ వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు,రాజ్యాంగ రక్షణ కొరకు మాల మహానాడు రాజీలేని పోరాటం చేస్తుందని రంజిత్ కుమార్ తెలిపారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు




చేసిన సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల్లో వాస్తవమైన సమాచారం లేకుండా కులాలవారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో గ్రామాల్లో మాలలను సమీకరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంద రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సూర్య www.suryaa.com





# పేద మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ప్రసంశనీయం

- అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి
- అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పేద గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం, గత ప్రభుత్వానికి భిన్నంగా నాణ్యమైన చీరలు అందించి పేదమహిళల సామాజిక గౌరవం పెంపొందే దిశగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల గ్రామీణ మహిళలకు ఎన్ కే నగర్ కమ్మ కల్యాణ వేదికలో ఇందిరమ్మ చీరలు అందించారు. సుజాతనగర్ మండల గ్రామీణ మహిళలకు మండలంలో రైతువేదికలో చీరలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు మోసే మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతున్నామని, ప్రతి పల్లె, బస్తీలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేశామని, భారీ తరహా ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి చోటులేకుండా పారదర్శకంగా అమలుచేస్తున్నామని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఆర్డీవో మధు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, నాయకులు వాసిరెడ్డి మురళి, సలిగంటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల భీమా పెంపు' గోడపత్రికను
# ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య(మేజర్ న్యూస్)**
జిల్లాలో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన భీమా పెంపు వివరణలను ప్రజలకు చేరువ చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం లో 'కార్మికుల భీమా పెంపు' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల భద్రతను బలోపేతం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, అనుకోని మరణాల సమయంలో కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించే దిశగా భీమా మొత్తం పెంపు ఒక చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సమాజమరణ భీమాను రూ.1 లక్ష నుండి రూ.2 లక్షలకు, ప్రమాద మరణ భీమాను రూ.6 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 16.50 లక్షల కార్మికులు లబ్ది పొందనున్నారని వివరించారు. భీమా ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి అందుబాటులో ఉండేందుకు కార్మిక శాఖ, భీమా సంస్థలు,బోర్డులు సమన్వయంతో వేగంగా సేవలను అందించాలని అధికారులకు సూచించారు. భీమా క్లెయిమ్ విధానం,



అవసరమైన పత్రాలు, అర్హతలు, టోల్‌ఫ్రీ నంబర్లు వంటి సమాచారాన్ని గ్రామ స్థాయి వరకు విస్తృతంగా చేరేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. కార్మిక కుటుంబాలు ఏ కష్టకాలంలోనైనా ఆర్థికంగా కూలిపోకుండా రక్షించేందుకు ఈ భీమా పథకాలు కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)**
పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్ ( బికోజి ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం సుమారు 100 కుటుంబాలు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి పాయం వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని గడిచిన 23 నెలలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకెళ్లామని అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి అనేకమంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని అన్నారు. గుండాల మండలాన్ని ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఎస్కే ఖదీర్, ముత్యమాచారి, వాంకుడోత్ అజయ్ (బికోజి), అబ్దుల్ నబీ, ముత్తయ్య, చాట్ల పద్మ, కాసిం, దారా అశోక్, నరేందర్, ఆలియా, ఇస్రార్, చంద్రశేఖర్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు
# జైలు శిక్ష విధించిన జడ్జి భవాని..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**
స్థానిక ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు నాలుగు రోజులు జైలు శిక్ష విధిస్తూ స్థానిక కోర్టు జడ్జి భవాని తీర్పునిచ్చినట్లు స్థానిక యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే క్రమంలో తనిఖీలలో పట్టుబడ్డ మరో ఎనిమిది మందికి కమ్యూనిటీ సర్వీసులను నాలుగు రోజులు విధించడం జరిగిందని తెలిపారు.ఈ దిశలోనే మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## దేవి ప్రసన్న కు
# శుభాకాంక్షలు తెలిపిన ఇబ్రహీం



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా దేవి ప్రసన్న ను పార్టీ అధిష్టాన వర్గం నియమించడం పట్ల జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మొహమ్మద్ ఇబ్రహీం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన దేవి ప్రసన్నను కలిసి బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేవి ప్రసన్న నేతృత్వంలో పార్టీ మరింత బలోపేత మౌతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ ఢంక బోగిస్తారని ఇబ్రహీం ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## రేణుకా చౌదరి పర్యటన
# జయప్రదం చేయండి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**
మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి పర్యటన త్వరలో మణుగూరులో పర్యటించనున్నారని, ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షురాలుగా తోట దేవి ప్రసన్న నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి పర్యటన అనంతరం ఎంపీ బలరాం నాయక్ పర్యటన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండల అధ్యక్షురాలు పూనం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి షబానా, ఉపాధ్యక్షురాలు బొద్దు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక దేరంగుల సుజాత, కన్నాపురం వసంత,డాకూరి సౌజన్య, బాడిస పార్వతి, సీనియర్ నాయకులు ఎండి షరీఫ్, పింగళి మాధవరెడ్డి, చారి, పార్టీ కార్యకర్తలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# శ్రమయతే జయతే... జిల్లా సమిష్టి కృషి ఫలితం జాతీయ అవార్డు

**- కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**

జిల్లా నీటి సంరక్షణలో సాధించిన విశిష్ట విజయాలకు గాను ప్రతిష్ఠాత్మక 'జల్ సంచయ్—జన్ భాగీదారీ' జాతీయస్థాయిలో మూడో జోన్‌కు చెందిన కేటగిరీ—3లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడం, విశిష్ట ఫలితానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం రూ.25 లక్షల నగదు బహుమతిని ప్రకటించిన విషయం విదితమే.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి , సెంట్రల్ వాటర్ బోర్డ్ కమిషన్ మెంబర్ పృధ్విరాజ్ కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి సంరక్షణకు చేపట్టిన ప్రతి కార్యక్రమం అధికారుల నిబద్ధత, గ్రామస్థాయి వర్గాల ప్రాముఖ్యతతో విజయవంతమైందని పేర్కొన్నారు. శ్రమయతే జయతే అనే నానుడికి నిజమైన ప్రతీరూపంగా భద్రాద్రి కొత్తగూడెం నిలిచిందని, జిల్లా సాధించిన చిత్రాలు,గణాంకాలు జాతీయ స్థాయి వేదికపై చూసినప్పుడు గర్వ భావన కలుగుతోందని అన్నారు.మొదట తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతలు ఎలా త్రవ్వాలన్న దానిపై పరిశీలన జరిపి ఎంపీడీవోలు ప్రతిపాదించిన మోడల్‌ను అమలులోకి తీసుకువచ్చామని, తరువాత ఉపాధి హామీ కూలీలు, పంచాయతీ వర్కర్ల తో ప్రత్యక్షంగా పాల్గొనడంతో త్రవ్వకాలలో ఎదురయ్యే సమస్యలను గుర్తించగలిగామని తెలిపారు. పనికి కావాల్సిన చిన్న పరికరాలు కూడా అందుబాటులో లేకపోవడంతో "పలుగు పారా" పరికరాలను జిల్లావ్యాప్తంగా పంపిణీ చేసి కూలీలకు సహాయంగా నిలిచామన్నారు. పంచాయతీ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో ప్రారంభమైన ఒక ఉద్యమం లా అన్ని శాఖల సమన్వయంతో జిల్లావ్యాప్తంగా విస్తరించి, జాతీయస్థాయిలో జిల్లాకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందించిందని చెప్పారు.అవార్డు సాధించడం ముఖ్య లక్ష్యం కాదని, భూగర్భ జలాల పరిరక్షణ, వ్యవసాయానికి నీటి అందుబాటును పెంచడం, వర్షపు నీరు భూమిలో చేరేలా చేయడం అసలు ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల బహుమతిని కూలీలకు త్రవ్వకాల భారాన్ని తగ్గించే యంత్ర పరికరాల కొనుగోళ్లకు వినియోగించాలన్న సూచన చేశారు. అలాగే జిల్లాలో ఇప్పటికే తవ్విన ఇంకుడు గుంతలను శుభ్రపరిచే కార్యక్రమాలు ప్రారంభించాలని, బయోచార్, ఫామ్ పౌండ్ల నిర్మాణం ద్వారా నేల సారాన్ని కాపాడి భూభాగ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లావ్యాప్తంగా సూచనలు జారీ చేశారని తెలిపారు. బయో చార్ట్ తయారీ మరియు ఫామ్ పాండ్ తవ్వకం ద్వారా మట్టిని కాపాడాలని దాని ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమం చివరగా జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా అధికారులకు,ఎంపీడీవోలు, పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గారు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి సత్కరించారు. నీటి సంరక్షణ ఉద్యమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ ఉత్సాహం, ఈ కృషి అదే విధంగా కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.







# కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**-సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు**

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

రాష్ట్రంలో ఏడు లక్షల మంది హమాలీ కార్మికులకు, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు నాలుగవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు కొలగాని బ్రహ్మాచారి, పిట్టల అర్జున్, ఈసం వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన రెండవ రోజు మహాసభలు పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది అసంఘటిత రంగ కార్మికులు ఉన్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయడం వలన కార్మికులు బానిసత్వంలోకి నెట్టబడుతున్నారన్నారు. బిల్డింగ్ వర్కర్స్ కు వెల్ఫేర్ బోర్డు కేటాయించిన రూ 500 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు.346 ఇన్సూరెన్స్ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం కాజేస్తుందని ఆరోపించారు. సిఐటియు అఖిల భారత మహాసభలలో నిర్ణయాలను అమలు చేయాలని మహాసభలలో సూచించారు. ఐక్య ఉద్యమాలను నిర్మించడంలో సి ఐ టి యు కీలకపాత్ర పోషించాలన్నారు. పోరాటాల ఫలితంగానే అంగన్వాడి ఆశాలు గ్రామపంచాయతీ మున్సిపాలిటీల జీతాలు పెరిగాయన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సిఐటియు పోరాట ఫలితాంగనే వచ్చిందన్నారు. గతంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇందిరా పార్క్ కు వెళ్తే అరెస్టులు చేసేవారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్లలోనే అరెస్టులు చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో సిఐటియు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

**-జిల్లా ఉద్యమాలకు పుట్టినిల్లు.. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు**


భద్రాద్రి కొత్తగూడెం సిఐటియు జిల్లా నాలుగో మహాసభలలో సి ఐ టి యూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడుతూ..పోరాటాలకు ఉద్యమాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పుట్టినిల్లు అని పేర్కొన్నారు మంచి కంటి కిషన్ రావు, పర్సా సత్యనారాయణ ఈ జిల్లాలో ఉద్యమాలు నిర్మించారని అన్నారు. ఉద్యమాలు నిర్మించడంలో సిఐటియు అగ్రభాగాన ఉన్నదని అన్నారు. సిఐటియు దోపిడి లేని వర్గ సమాజం కొరకు పనిచేస్తుందన్నారు. ఆర్థిక, సామాజిక, లింగ విభేదాలు లేని సమాజం కోసం పోరాటమే లక్ష్యంగా పోరాడుతుందన్నారు.సోషల్ మీడియాలో నాలుగు కోడ్ ల పై బిజెపి, బి ఎం ఎస్ అసత్య ప్రచారాలు చేస్తూ కార్మికులను పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానం బ్రిటిష్ కాలం నుండి కార్మిక వర్గం సాధించుకున్న హక్కు అని అన్నారు. అంతర్జాతీయ రిపోర్టుల ప్రకారం భారతదేశంలో నిజ వేతనాలు పడిపోతున్నాయని నివేదికలు చెబుతున్నాయన్నారు. ప్రభుత్వాలు నిత్యవసర ధరలు పెంచుతున్నారని అన్నారు కానీ కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలలో కార్మిక వర్గ నాయకత్వం ప్రవేశించాలని అప్పుడే కార్మిక హక్కులు రక్షించబడతాయన్నారు. నవంబర్ 26న అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన తెలియజేస్తామన్నారు. జనవరి 19న కార్మిక కర్షక ఐక్యత వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో కార్మిక ఐక్యత ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాబోయే కాలం పోరాటకాలమని అన్నారు. కార్మికుల సమస్యలు బాధలు ఎర్రజెండా వల్లనే సాధ్యమైతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరం సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏజే రమేష్, కే బ్రహ్మాచారి, జి పద్మ ,ఎం వి అప్పారావు, గద్దల శ్రీనివాస్ రావు, ఎస్ ఏ నబి ,బి వెంకటరాజు, నర్సారెడ్డి, ఆహ్వాన సంఘం అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు, కోశాధికారి సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరల పంపిణీ

- ఎమ్మెల్యే జారే చీరల పంపిణీ తో గ్రామాల్లో పండగ వాతావరణం
- ఏకరూప చీరల పంపిణీ సమానత్వానికి ప్రతీక
- ఇందిరమ్మ చీరల పంపిణీ లో కాంగ్రెస్ నాయకుడు రాజేష్

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని జగన్నాధపురం పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ ని కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ సోమవారం పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలు అందించడం అశ్వారావుపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఇందిరమ్మ చీరల పంపిణీతో పండగ వాతావరణం నెలకొన్నదని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా సోదరీమణుల కుటుంబ సభ్యులు అన్నదమ్ములు ఇచ్చే సారె తో సమానమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఒ షఫియా గ్రామస్తులు షేక్ జలీల్ ద్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కిషన్ రావు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**
తుదుందెబ్బ జిల్లా కోశాధికారి సూర్నబాక కిషన్ రావు మండల కేంద్రంలో సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఖదీర్, పాయం గణేష్, బొర్ర వెంకటేశ్వర్లు మండల సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండలానికి జేఎస్జేబీ అవార్డు..

**-అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్...**
**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
అన్నపురెడ్డిపల్లి మండలం జల్ సంచార్ జన్ భగీదారి (జెఎస్జెబి ) అవార్డు కు ఎంపికైంది. అవార్డును ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షాబ్బా, ఉపాధి హామీ ఏపీఓ ప్రమీల, ఐకెపి ఎపిఎం నాగేశ్వరావుకు సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాపూరి మహాలక్ష్మి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూగర్భ జలాలు పెంచేందుకు సెప్టెంబర్ 2024 నుండి మే 2025 వరకు 4000 ఇంకుడు గుంతలకు 5200 ఏర్పాటు చేసినందుకు ఆరవ జాతీయ వాటర్ అవార్డ్స్ లో భాగంగా మండలానికి అవార్డు దక్కిందన్నారు. తొట్టిపంపు గ్రామీణ పంచాయతీలో ఎటువంటి యంత్రాలు వినియోగించకుండా టార్గెట్ ను పూర్తి చేసినందుకు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి పిల్లి వెంకటేష్ ను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి.....
- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఎర్రం శెట్టి వెంకట రామారావు..

**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్పారాలను తొలగించాలని శిధిలవస్తకు చేరిపై వంగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి టెక్నికల్ ఏఈ రోహిణి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కేవలం నాలుగడుగుల ఎత్తులోనే విద్యుత్ ట్రాన్స్పారం ఉండటం వల్ల గేదెలు విద్యుత్ ప్రమాదం గురై మరణిస్తున్నాయని చిన్నపిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ట్రాన్స్పారాన్ని ఎత్తు పెంచాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పందించడం లేదని ఆరోపించారు. అంతే కాకుండా కొత్త కాలనీలో 30 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్నావని వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఇండ్ల మీద నుండి విద్యుత్ లైన్ లు ఉండటం కరెంటు పోల్ ఇరిగిపోవటం వంటి సమస్యలు ప్రజల్ని వేధిస్తున్నాయని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు రాజుపేట కాలనీలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు 12 గంటల అవుతున్న ఒక అధికారి కూడా అందుబాటులో లేరని ప్రజాపాలనంటే ఇదేనా అని గడ్డం స్వామి ప్రశ్నించారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి.....**

సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించిన వారికి డబుల్ బెడ్ రూములు ఇచ్చి విద్యుత్ బిల్లులు మాత్రం రెండు మూడు వేల రూపాయలు వసూలు చేయటం దుర్మార్గమని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత అందించాలని సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డిమాండ్ చేశారు. కరకట్ట పరిసర ప్రాంతాలలో పూరి గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు ముంపు పేరుతో తమ ఇళ్లను తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు విద్యుత్ బిల్లులు మాత్రం వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యుత్ బిల్లులు సైతం లబ్ధిదారుల పేరు మీద రాకుండా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పేరు మీద రావటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వెంటనే లబ్ధిదారుల పేరు మీద విద్యుత్ బిల్లులు ఇవ్వాలని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. భూపతి రావు కాలనీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న నిరుపేద మహిళ ఇంటికి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉంటే తొలగించమని ఎన్నిసార్లు అభ్యర్థించిన అధికారి స్పందించడం లేదని ఆ కారణంతో పేదింటి మహిళ ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోకుండా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే ఇండ్ల మీద నుంచి ఉన్న విద్యుత్తు లైను తొలగించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని వెంకట్రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి జీవనజ్యోతి కనక శ్రీ శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ చెన్నూరు వెంకటరమణ నాయకులు హైమావతి లంబురమణ కాకా రమణ తదితరులు పాల్గొన్నారు



# బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి....

**తెలంగాణ ప్రజా కవి చుక్క రామ నర్సయ్య.**
**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**
అతి త్వరలో పాల్వంచలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రావ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా కవి చుక్క రామ నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కనివిని ఎరుగని రీతిలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రజాసంఘాలకు చెందిన నాయకులు, కళాకారులు, కవులు పాల్గొనే ఈ కార్యక్రమాల్లో 200 మంది డప్పు కళాకారులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం స్వర్గీయ కవి అందెశ్రీని స్మరించుకుంటూ మౌనం పాటించి నివాళులర్పించారు. చివరిగా కమిటీ సభ్యులు రామ నరసయ్యను ఘనంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ సేవాసమితి అధ్యక్షులు దండోరా శ్రీను, గౌరవాధ్యక్షులు కాల్వ భాస్కరరావు , కొత్తపల్లి సోమయ్య,గౌరవ సలహాదారు లు కాల్వ ప్రకాష్ రావు,ముళ్ళపాటి రాజేంద్ర కుమార్ ,గొడ్ల మోహన్రావు, శ్రీరాములు, దేవిలాల్ నాయక్, ఆదాం, మధు తదితరులు పాల్గొన్నారు.



## జానంపేట పంచాయతీకి
# అరుదైన గౌరవం



-కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న సెక్రటరీ

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

జల శక్తి జల్ అభియాన్ లో పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీకి గౌరవం దక్కింది.జల శక్తి జల్ అభియాన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరచినందుకు జానంపేట గ్రామపంచాయతీ సెక్రటరీ షేక్ ఖాజా హుస్సేన్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకో నున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి జానంపేట గ్రామపంచా యతీ ప్రజలు శుభాకాంక్షలు తెలి యజేశారు. ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ సెక్రటరీగా తన విధి నిర్వహణలో ఎంపీఓ వెంకటేశ్వర రావు అందించిన సలహాలు,సూచ నలు ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. గిరిజన గ్రామాల్లో సైతం తాగునీరు అందించడానికి ఎంపీవో, తన సహచర సెక్రటరీలు పడిన కృషిని మర్చిపోలేనన్నారు .జల శక్తి అభియాన్ అనేది భార తదేశంలో నీటి సంరక్షణ , నిర్వ హణను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక మిషన్-మోడ్ ప్రచారం అని తెలిపారు. నీటి కొరత ఉన్న జిల్లాల్లో నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, నీటి పున ర్వినియోగం మరియు వాటర్‌షెడ్ అభివృద్ధి వంటి ఐదు ముఖ్యమైన అంశాలపై దృష్టి సారిస్తుందని తెలిపారు. 2019లో ప్రారంభ మైన ఈ ప్రచారంలో పౌరుల భాగస్వామ్యం కీలకంగా ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు.

# డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- చీరలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని డ్వాక్రా స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీని పడమట నర్సాపురంలో సోమవారం ప్రారంభించారు.డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల గోపాలరెడ్డి,పంచాయతీ కార్యదర్శి మహిళలకు చీరలను అందించారు.ఈ సందర్భంగా గోపాల రెడ్డి మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశంతో,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి సూచనలతో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచారని,త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజా పాలన వేడుకల నిర్వహణలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం సంతోషకరమని గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి హారిక, వెలుగు సీసీ నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ హరీష్,సంగం చినరాజ,నరసింహారావు,బూరం రమేష్,గ్రామ దీపికలు ఉషశ్రీ,శిరీష,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పునీత పేతురు పౌలు దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

- దివ్యబలి పూజను సమర్పించిన సోదరులు అంతోని,జయానంద్
- స్థానిక విచారణ గురువు జేసు ప్రసాద్



**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ఆర్సియం విచారణలోని పునీత పేతురు పౌలు దేవాలయ15వ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని,తిరు హృదయ సభ విచారణ గురువు సిద్దెల జేసు ప్రసాద్,డీకన్ ఉప గురువు అరుణ్ తెలిపారు.విచారణ చర్చి15వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా పాలేరు విచారణ మోస్ట్ రెవరెండ్ గురువు కొమ్ము అంతోని, కొత్తగూడెం ఇన్ఛార్జి డినరీ సెంట్ ఫ్రాన్సిస్ ఓసిడి ప్రొవిన్షియల్ గురువులు జయానంద్ దివ్యబలి పూజను సమర్పించారు.అనంతరం గురువులు ప్రసంగిస్తూ... గత 2011 నవంబర్ 24న దేవాలయ ప్రతిష్ట జరిగిందని గుర్తు చేశారు. నేటికీ 14 ఏళ్లు పూర్తిచేసుకుని15 ఏటన ప్రతిష్ట మహోత్సవం జరుపుకోవడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. పునీత పేతురు పౌలు వ్యక్తిత్వాలను వారి సేవలను గుర్తు చేశారు.విశ్వాసం, ప్రసంగం, పశ్చాత్తాపం హృదయ మార్పిడి, యేసు ప్రభువు చేసిన బోధనలకు జీవితానికి ఆదర్శవంతంగా జీవించడం,నిన్నువలె నీపొరుగువారిని ప్రేమించడం, ఒకరికొకరు ప్రేమించుకోవడం, శాంతిసమాధానాలతో జీవించడం క్రైస్తవులకు ప్రధానసూత్రమన్నారు. ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి, మర్కోడు, జిన్నెలగూడెం గ్రామాల్లోని ఆర్సిఎం క్రైస్తవ భక్తులు, ప్రజలు, క్రైస్తవేతరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శాంతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రవేశ గీతం చక్కటి నృత్యాలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం గురువులకు పట్టుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు గురువులు జయరాజు, ఓసిడి, బాల సుజాతనగర్, నాయుడుపేట విచారణ గురువు కూరపాటి యాకోబు, జూలూరుపాడు లూర్దు కిరణ్, అంజులో, డివిఎస్ సిస్టర్స్, ప్రశాంత, ప్రిన్సిపాల్ మహిత, నిర్మల సిస్టర్స్ బెర్త,నింపా జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, ఉపదేశులు కీసరి కిరణ్, నాగేశ్వరరావు, అంతోని,సంఘనాయకులు కామల్ల రాంబాబు, రామ్మూర్తి నాగేశ్వరరావు, బొమ్మెర సత్యం, యూత్ మద్దెల నవీన్, బొబ్బిలి జీవన్,జోజీ,మరియదళం మహిళలు సంఘస్తులు పాల్గొన్నారు.




## టియుసిఐ జిల్లా శిక్షణా తరగతులను
# జయప్రదం చేయండి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

ఈనెల 27న కొత్తగూడెం ఉర్దూగర్లో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, టియు సిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కార్మికులకు పిలుపుని చ్చారు. సోమవారం జరుపుల సుందర్ అధ్యక్షతన టేకులపల్లి టిప్పర్ లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సమూలంగా మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్, గెజిట్ విడుదల చేసి అమలుకు పూనుకున్నది. ఇది కార్మికుల మెడ మీద కత్తి పెట్టేలాగా, ఈరోజు 8 గంటల పనిని మార్చి వేశారు వారానికి 48 గంటలు రోజుకు 10 , 12 గంటలు అవసరాన్ని బట్టి చేసే విధంగా అదనంగా చేస్తే ఓటి ఇచ్చే విధంగా సవరణకు పూనుకొని కార్మికులను లేకుండా యాజమాన్యాలు చేసే విధంగా వారికి అనుకూలంగా చట్టాలు చేయడం వల్ల కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని అన్నారు. ఈ చట్టాల మీద అవగాహన కోసం ఈ నెల 27న కొత్తగూడెంలోని ఉర్దూగర్లో శిక్షణ తరగతులు జరగబోతున్నాయని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బానోతు రాజేష్, చింటూ, రాము, సైదులు, రాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగులేబర్ కోడ్ లనువెంటనేరద్దుచేయాలి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం 29కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లు గా మారుస్తూ ,శనివారం దేశవ్యాప్తంగా అమలులోకి తెస్తున్నట్టు ప్రకటన విడుదల చేయడం పట్ల ఏఐటీయూసీ నాయకులు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాలు మారుస్తూ ,కార్మికులకు అందాల్సిన అలవెన్సులు, షేడ్ లు తదితర సౌకర్యాలను కాలరాస్తు, పెట్టుబడిదారులకు అనుకూలంగా 12గంటలకు పైగా పని చెయ్యాలని,కార్మికుల మీద లేబర్ కోడ్ ల రూపం లో, పని గంటల ఒత్తిడి తీసుకొస్తున్న ,బీజేపీ ప్రభుత్వ తీరు పట్ల పిట్ కార్యదర్శి మధుకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా యూనియన్ అగ్ర నాయకత్వ ఆదేశానుసారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆవరణలో, కార్మికులు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ ఇల్లందు ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, మాట్లాడుతూ, దశాబ్దాల క్రితం అనేక పోరాటాలు చేసి సాధించిన, హక్కులను కాలరాసేలా బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు, అమలులోకి తెస్తున్నదని దీని వల్ల కార్మికులు, అనేక హక్కులు కోల్పోనున్నారని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చి తెస్తున్నందు వల్ల ,దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారని తెలిపారు. సమ్మెహక్కు కోల్పోవడం, గ్రాట్యుటీ చట్టం, బోనస్ చట్టం, అలవెన్సులు వంటి అనేక హక్కులు కోల్పోతారని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి ,పాత చట్టాలనే కొనసాగించాలని, లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని, జేఏసీగా ఐక్య వేదిక ఏర్పాటు చేసుకుని పోరాటాలు చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం కెఒసి .మేనేజర్ .పేరాల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో పిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్, అజ్మీరా కిషోర్, సామల శ్రీనివాస్, కరుణ ,శంకర్ ,దల్ సింగ్, కనకరాజు,శ్యామ్ సుందర్, హతిరామ్,హీరాలాల్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- **ఈ నెల 25,26న జాతీయ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**

కార్మికుల హక్కులను కాలరాసేందుకు, భారత పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురు లేకుండా చేయడానికే కేంద్ర ప్రభుత్వం నూతనంగా 4లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కార్మికసంఘాల నాయకులు మండి పడ్డారు. సోమవారం పట్టణంలోని శేషగిరిభవన్ లో కార్మిక నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రప్ర భుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తు న్నాయన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగిం చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసు కువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ నెల 25న అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఈ నెల 26 ఉదయం జిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడం అదే రోజు సాయంత్రం సింగరేణి వ్యాప్తంగా అన్ని జీ ఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు.ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి, ఐ ఎన్ టి యూ సీ, సీ ఐ టీ యూ, టీ బీ జీ కే ఎస్ ముఖ్య నాయకులు సారయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, వీరస్వామి,గట్టయ్య, ఎర్రగని కృష్ణయ్య,హుమాయూన్, సందబోయిన శ్రీనివాస్, నాయకులు,నరసింహ రావు,పీతాంబరం, కాపు కృష్ణ, వెంకటే శ్వర్లు,హుమాయూన్, ఆల్బర్ట్, తుమ్మ శ్రీను, ఐలయ్య, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్తావరంపై పోలీసుల దాడి

- **పోలీసుల అదుపులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు**
- **రూ.2 వేలు స్వాధీనం,కేసు నమోదు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలో పేకాట స్థావరంపై జూలూరుపాడు పోలీసులు మెరుపు దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకు న్నారు.వివరాలను పోలీస్ హెడ్ కానిస్టేబుల్ దయానంద్ వెల్లడిం చారు.జూలూరుపాడు గ్రామ శివారున ఉన్న పెట్రోల్ బంక్ వెనక ఉన్న వ్యవసాయ పొలంలో ముగ్గురు వ్యక్తులు ఎవరికీ కనబడ కుండా స్టావరం ఏర్పాటు చేసుకొని పేకాట ఆడుతుండగా తమ పోలీసు సిబ్బందితొ వెళ్లి మెరుపు దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నా మని తెలిపారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులు మండల పరిధి లోని అన్నారు పాడు గ్రామానికి చెందిన బానోతు ప్రసాదు, గుగులోతు భాస్కర్, గుగులోతు వినోద్ కుమార్ వ్యక్తులని, వారి వద్ద నుండి రూ 2వేలను, 52 పేక ముక్కలను పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకున్న అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసామని హెడ్ కానిస్టేబుల్ దయానంద్ పేర్కొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**



రైతులు దళారీల బారిన పడకుండా సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొం దాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి శివారు గ్రామమైన పేటచెరువు గ్రామంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యానికి క్వింటాకు ఏ గ్రేడు రూ 2389, సాధారణ ధాన్యం రూ 2369 మద్దతు ధర ఇస్తున్న దన్నారు తెలంగాణ ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు రూ 500లు బోనస్ ఇస్తున్నదని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు కనగాల నారాయణరావు, జరబన సీతారాం బాబు,సీఈవో ప్రసాద్, రైతులు కొండం వెంకన్న,లోగాని రామారావు,వజీర్,వాడే రాములు పాల్గొన్నారు.

# 4 లేబర్ చట్టాలను రద్దు చేయాలి

- **నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన**
- **ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను తొలగించి 4 చట్టాలను చేయడాన్ని వ్యతిరేకిస్తూ నేడు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. ఐఎ న్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో సోమవారం రుద్రంపూర్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావం లేని నల్ల చట్టాలను సింగరేణి కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తూ రేపు మైన్స్ ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో పనిచే యుచున్న ప్రతి ఉద్యోగి ఈ కుట్రకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నీరస తెలపాలని ఐఎన్ టియుసి, ఏఐటీయూసీ, సిఐటియు, టీబీజీకేఎస్, అన్ని సంఘాల నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే.గౌస్, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, యం.కొమురయ్య, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి.సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, కె.నటరాజ్, డి.శంకర్ బాబు, మల్లికార్జునరావు, భాను కమల్, భరత్, నాయకులు రాజశేఖర్, కొలుగురు శ్రీనివాస్, కే.కుమార్, మంగ రమేష్, కొప్పుల కుమార్, కిరణ్, నాగుల శంకర్, డి.శ్రీనివాస్, కుమారస్వామి, రంగినేని వెంకటేశ్వర రావు, గుత్తుల రవి, మిత్రులు శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి ఏడు సంవత్సరముల జైలు శిక్ష

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**

పోక్సో కేసులో వ్యక్తికి 7 ఏడు సంవత్సరాలు ఖైదీ, రూ 3 వేలు జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఫోక్సో స్పెషల్ జడ్జ్.)ఎస్. సరిత సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు ఇలాఉ న్నాయి బూర్గంపాడ్ మండలం, సారపాక గాంధీనగర్ కు చెందిన యువతి తన ఫిర్యాదులో తన మైనర్ అమ్మాయినీ అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు పై 2020 డిసెంబర్ 9 వ తేదీన అగాయిత్యం చేయగా అట్టి విషయం పైన బూర్గంపాడ్ పోలీస్ వారికి 2020/ డిసెంబర్12 న ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . బాలకృష్ణ కేసు నమోదు చేసుకోగ, అప్పటి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ కే. ఆర్. కే. ప్రసాద్ దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. కల్తీ వెంకటేశ్వర్లు పై నేరం రుజువు కాగా, సెక్షన్ 9(1), రెడీ విత్ సెక్షన్ 10 ప్పోక్సో యాక్ట్ ప్రకారం ఏడు సంవత్సరములు , భారత శిక్షా స్మృతి 354(బి) ప్రకారం మూడు సంవత్సరములు, భారత శిక్షాస్మృతి 452 ప్రకారం మూడు




సంవత్సరములు జైలు శిక్ష, మూడు శిక్షలు ఏకకాలంలో అనుభవించ వలె ననియు, మూడు సెక్షన్లకు ఒక్కొక్క వేయి రూపాయల జరిమానా చొప్పున మొత్తము రూ .3000/- జరిమానా, జరిమానా చెల్లించనీ యెడల, మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహిం చారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఎస్సై డి. రాఘవయ్య ,లైజాన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సీ. మహమ్మద్ అక్రమ్ లు సహక రించారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి

## - ముఖ్యఆదితిగా సత్తుపల్లి ఎమ్మెల్యే


**కల్లూరు,నవంబర్ 24(సూర్య న్యూస్)**

కల్లూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కల్లూరు తల్లాడ మండలాల డ్వాక్రా మహిళలకు ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద పాల్గొని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఇందిరమ్మ చీర కట్టుకొని ఒక సాధారణ మహిళగా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళలకు అందించిన ఇందిరమ్మ చీర ఎంతో బాగుందని,మంచి రంగు, క్వాలిటి గా వుంది అని మహిళలు అందరు తరుపున ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.ముందుగా కల్లూరు, తల్లాడ మండలాల డ్వాక్రా మహిళలుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల,పొంగులేటి చిత్రపటాలకి పాలాభిషేకం చేసి.అనంతరం మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు వ్యవసాయమార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు తహసీల్దార్,ఎంపీడీఓ, తల్లాడ





తహసీల్దార్,ఎంపీడీఓ,తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు, తల్లాడ, కల్లూరు ఏపీఎం లు,కల్లూరు, తల్లాడ మండలం డ్వాక్రా మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలయ పాలెం మండలం లో పల్లెల్లో స్థానిక సందడి నెలకోంది. రిజర్వేషన్లపై ఉత్కంఠ బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయా పంచాయతీలు, వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధమవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది

**ప్రజల్లోకి ఆశావాహులు:**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్ లే అధిక శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కె.వి.ఆర్ యువసేన




**కల్లూరు నవంబర్ 24 (సూర్య న్యూస్)**

మండల పరిధి నారాయణపురం గ్రామ ంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో కె.వి.ఆర్ యువసేన నాయకులు గొల్లమందల రవికాంత్ పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల ఇరుముడి సందర్భంగా స్వాములకు ఆర్థిక సహాయం అందించారు. 41 రోజు ప్రతిష్టాత్మకంగా నిష్టతతో దీక్ష చేశారని, ఆ స్వామివారి ఆశీస్సులు దీక్ష చేసిన కుటుంబాలకు ఉండాలని అయ్యప్పను వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో గురుస్వామి అల్లం నాగభద్రారెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని మంగళ్ తండా గ్రామ పంచాయతీ ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన బానోత్ సురేష్ (37) అనే రైతు విద్యుత్ షాక్ కు గురై మరణించారు. పోలీసులు కథనం ప్రకారం సురేష్ బోరు మోటర్ కు కరెంటు రాకపోవడంతో ట్రాన్స్ఫర్ ను పరిశీలించడానికి వెళ్లిన సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఘటనను ఓ పాదచారి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా బాధితున్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం ఓ ప్రైవేట్ హాస్పిటలకు తరలించగా వైద్యులు అతన్ని మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి ఓ భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లక్కినేని ఇంటికి నందమూరి



**కల్లూరు నవంబర్24(సూర్య న్యూస్)**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్న చిన్ననాటి స్నేహితులు కాలేజీ ఫ్రెండ్స్ ఆంధ్ర నాగార్జున యూనివర్సిటీలో కలిసి చదువుకున్న మిత్రుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆప్ కాపు చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ ఎన్టీఆర్ లెటర్ సొసైటీ చైర్మన్ తొండపు దశరధ జనార్దన్, నటసార్వభౌమ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కుమారుడు రామకృష్ణ. ఈ సందర్భంగా యూనివర్సిటీలో స్నేహాన్ని గుర్తు పెట్టుకొని వారు ఇంటికి రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రమేష్, జాస్తి శ్రీనివాసరావు, దామల రాజు, ఉబ్బన ఏసు తదితరులు పాల్గొన్నారు.